Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్


నేడు ఇడుపులపాయకు షర్మిల రాక

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

ఆదివారం, 01 సెప్టెంబర్ 2024 విజయవాడ | సంపుటి: 01 - సంచిక : 83 | పేజీలు : 08 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# ఆగని వర్షం.. ఆగిన జనజీవనం

## నీటమునిగిన పంటలు - జలమయమైన గ్రామాలు

**విజయవాడ-సూర్య వాస్తవం**

వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. గుంటూరు జిల్లా మంగళగిరిలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు అయింది. రోజు కేవలం రెండు గంటల వ్యవధిలో మంగళగిరిలో 86మీమీ, తుళ్లూరులో 79మీమీ రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. వాగులు, వంకలు, రోడ్లు, డ్రైన్లు జలమయమయ్యాయి. అనేక ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విశాఖ, ఎన్టీఆర్, బాపట్ల, ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. అల్లూరి జిల్లాలో ప్రాథమిక పాఠశాలలకు సెలవు ప్రకటించారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. అవసరం ఉంటే తప్ప ఇల్లు వదిలి బయటకు వెళ్లొద్దని ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు శెలవు అధికారులు ప్రకటించారు. విజయవాడ వన్ టౌన్ చేపల మార్కెట్, జెండా చెట్టు వీదులు, రోడ్లు వర్షము నేటితో చెరువుల్లా మారాయి.మొఘల్ రాజ్ పురంలో కొండ చరియలు విరిగిన పడి ఒకరు మృతి చెందారు.

విజయవాడలో భారీగా, ఏకధాటిగా కురుస్తున్న వర్షంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ద్విచక్ర వాహనాలు మరికొన్ని గంటల పాటు రోడ్ల పైకి రావొద్దని పోలీసుల హెచ్చరికలు జారీ చేశారు. బయటకు రావొద్దని పోలీసుల హెచ్చరికలు, నగరంలో ప్రధాన రోడ్లన్నీ జలమయం అయ్యాయి. జాతీయ రహదారుల నుంచి సర్వీస్ రొడ్లలోకి వాహనాల మళ్లించారు. జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాలు అనుమతించవద్దని పోలీసుల ఆదేశాలు జారీ చేశారు. వీఐపీల సెక్యూరిటీ సిబ్బందిని అలెర్ట్ చేయాలని అధికారుల ఆదేశాలు జారీ చేశారు. విజయవాడలోకి వచ్చే వాహనాలు దారి మళ్లించాలని సూచన చేశారు. పొట్టిపాడు టోల్ గేట్ వద్ద



- మిగతా 2లో..

మహిళలపై అఘాయిత్యాల కేసుల్లో
# సత్వర న్యాయం
- ప్రధాని నరేంద్ర మోడీ




**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

దేశంలోని మహిళలపై అఘాయిత్యాల కేసుల్లో ఎంత వేగంగా న్యాయం జరుగుతుందో.. అప్పుడే వారి భద్రతపై ఎక్కువ భరోసా ఏర్పడుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ సమక్షంలో జరిగిన జిల్లా న్యాయవ్యవస్థ జాతీయ సదస్సు ప్రారంభ సెషన్‌లో ప్రధాని పాల్గొని మాట్లాడారు. న్యాయవ్యవస్థలపై ప్రజలు ఎన్నడూ అపనమ్మకం చూపలేదన్నారు. ఇక ఇదే సదస్సులో దేశంలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి ప్రస్తావించారు. 'దేశంలో మహిళలకు భద్రత కల్పించేందుకు ఇప్పటికే అనేక కఠినమైన చట్టాలు ఉన్నాయి. ఇలాంటి కేసుల్లో వేగంగా విచారణ పూర్తి చేసి శిక్షలు విధించాలి.

- మిగతా 2లో..

4 నుంచి జమ్మూకాశ్మీర్‌లో
# ఎన్నికల ప్రచారం



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

జమ్మూకాశ్మీర్‌లో వచ్చే నెల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో లోక్‌ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. సెప్టెంబర్ 4 నుంచి రాహుల్ ఎలక్షన్ క్యాంపెయిన్ మొదలుపెట్టనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ సీనియర్ నేత గులాం అహ్మద్ మీర్ ఇప్పుడు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో దూరు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. రాహుల్ కూడా ఈ దూర్ నియోజకవర్గం నుంచే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారని, సెప్టెంబర్ 4వ తేదీన దూర్ నియోజకవర్గంలో జరిగే బహిరంగ సభలో రాహుల్ ప్రసంగించనున్నారని పార్టీ వర్గాల సమాచారం. కాగా, ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీల మధ్య సీట్ల ఒప్పందం కుదిరింది. 90 సీట్లలో 51 నేషనల్ కాన్ఫరెన్స్, 32 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేయనుంది. మిగిలిన 7 సీట్లు ఎస్‌టి రిజర్వ్‌డ్ సీట్లు.

# కొండచరియలు విరిగిపడి నలుగురు మృతి

- విచారం వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు నాయుడు
- ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున పరిహారం

**అమరావతి -సూర్య వాస్తవం**

విజయవాడలో భారీ వర్షానికి మొగల్రాజపురంలో ఇళ్లపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో నలుగురు మృతి చెందారు. బండరాళ్లు విరిగి పడ్డంతో మేఘన, బోలెం లక్ష్మీ, లాలు, అన్నపూర్ణ అనే నలుగురు ప్రాణాలు విడిచారు. దీనిపై సిఎం చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడి వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. ప్రజలు అధికారుల సూచనలు పాటించాలని కూడా తెలిపారు.




సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి



# పార్టీ మారడం లేదు

**తిరుమల-సూర్య వాస్తవం**

టిడిపి కూటమిలో మహిళలకు రక్షణ కరువయ్యిందని మాజీ మంత్రి ఆర్‌కె రోజా విమర్శించారు. శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని.. అదంతా ఊహాగానమే అని తెలిపారు. పార్టీ మారుతున్న వారు ఒకసారి పునరాలోచించుకోవాలని సూచించారు. పార్టీకి ద్రోహం చేసిన వారిని ఎవరూ క్షమించరన్నారు. ఎంతమంది పార్టీ వీడినా వైసిపికి వచ్చే నష్టమేమీ లేదని పేర్కొన్నారు. నంద్యాల జిల్లా ముచ్చుమర్రి ఘటనలో చిన్నారి మృతదేహాన్ని ఇంకా కనిపెట్టలేకపోయారని విమర్శించారు. గుడ్లవల్లేరులో ఏం జరగలేదని ఎస్పి అనడం దురదృష్టకరమని అన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుపై కాకుండా.. మహిళలకు రక్షణ కల్పించడంపై ప్రభుత్వం దృష్టిపెట్టాలని హితవు పలికారు.

## మహిళలపై అఘాయిత్యాల కేసుల్లో

# సత్వర న్యాయం

(మొదటిపేజీ తరువాయి)

2019లో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు చట్టాన్ని తీసుకొచ్చాం. ఈ చట్టం కింద సాక్షులను రక్షించే కేంద్రాలను ఏర్పాటు చేశాం. జిల్లా పర్యవేక్షక బలందాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. వీటిని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. అప్పుడే మహిళలపై నేరాల విషయంలో వేగంగా తీర్పులు వెలువడతాయి’ అని ప్రధాని మోడీ అన్నారు.

## నేడు ఇడుపులపాయకు షర్మిల రాక



**వేంపల్లె-సూర్య వాస్తవం:** వేంపల్లె జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి పిసిసి చీఫ్ షర్మిలా వచ్చేయనున్నారు. ఈనెల 3 వరకు జిల్లాలో కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అందు బాటులో ఉంటారు. హైదరాబాద్ నుంచి బయలుదేరి ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఇడుపులపాయకు చేరు కుంటారు. రాత్రి వ్యవసాయ క్షేత్రంలోని గెస్ట్ హౌస్ బస చేస్తారు. 2న ఉదయం 8 గంటలకు వైఎస్ఆర్ సమాధి వద్దకు వెళ్లి వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పినున్నారు. అనంతరం కడపకు బయలు దేరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కాంగ్రెస్ నేతలను, కార్యకర్తలను కలిసి పార్టీ బలోపేతంపై చర్చిస్తారు. 3న కడపలో ఉన్న కలెక్టర్‌ను కలిసి ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్తారు. 12.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులు, కార్యకర్తలతో కలిసి జిల్లా సమస్యలను తెలుసు కుంటారు. అనంతరం తిరిగి ఇడుపులపాయకు వెళ్తారు. 4న 11.40 గంటలకు కడప ఎయిర్ పోర్ట్‌కు వెళ్లి అక్కడ నుండి విజయవాడకు బయలుదేరుతారు.

### జగన్ బాటలోనే చంద్రబాబు వెళ్తున్నారు

కూటమి ప్రభుత్వం వైద్య, విద్య సంస్థలకు వైఎస్ఆర్ పేరును తొలగించడాన్ని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తప్పుబట్టారు. వైద్య, విద్యా సంస్థలకు ఎన్టీఆర్ పేరు తొలగించి మాజీ సీఎం వైఎస్ జగన్ ఆనాడు పెద్ద తప్పు చేశారని తెలిపారు. ఇప్పుడు అదే బాటలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నడుస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్(ఎక్స్) వేదికగా ఘాటుగా స్పందించారు. ఏపీలో మెడికల్ కాలేజీలకు, కాలేజీ ఆస్పత్రులకు కీర్తిశేషులు ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేరు తొలగించడాన్ని ప్రతీకార చర్యగా భావిస్తున్నామని షర్మిల అన్నారు. ఎన్టీఆర్ అయినా, వైఎస్సార్ అయినా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడిన వాళ్లేనని, పాలనలో తమదైన ముద్ర వేసిన వాళ్లే అని చెప్పారు. వాళ్లిద్దరినీ రాజకీయాలకు అతీతంగానే చూడాలి తప్పితే.. నీచ రాజకీయాలు ఆపాదించడం సమంజసం కాదని హితవు పలికారు. వైఎస్ఆర్ అమలు చేసిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంట్, రుణమాఫీ, ఉచిత కరెంట్, పెన్షన్లు, ఇలా ప్రతి పథకం దేశానికే ఆదర్శమని షర్మిల కొనియాడారు. వైఎస్ఆర్ ఏదో ఒక్క పార్టీకి సొంతం కాదని.. తెలుగు వారి ఆస్తి అని తెలిపారు. తెలుగు వారి గుండెల్లో ఆయన స్థానం ఈనాటికీ పదిలంగానే ఉందని అన్నారు. వైసిపి మీద ఉన్న కోపాన్ని వైఎస్సార్ మీద రుద్దడం సరికాదని అన్నారు.

## బిజెపికి మద్దతు ఉపసంహరించుకోండి

**తిరుపతి -సూర్య వాస్తవం:** కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం సంక్షోభంలో పడిందని, బిజెపికి చంద్రబాబు తన మద్దతును ఉపసంహరించుకోవాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ సూచించారు. తిరుపతి గంధమనేని శివయ్య భవన్‌లో శనివారం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ గ్రాఫ్ రోజు రోజుకూ తగ్గుతోందని, మోడీని మార్చాలని బిజెపి నేతలే అంటున్నారని, మోడీ తీరుపై ఆర్ఎస్ఎస్ నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. మోడీ నియంతృత్వ పోకడలతో జనం విసిగిపోయారని, బంగ్లాదేశ్ పరిస్థితులే ఇండియాలో వచ్చే పరిస్థితి ఉందన్నారు. వైసిపి హయాంలో ఆంధ్రలో జరిగిన భూ అక్రమాలపై నిష్పక్షపాతంగా విచారణ చేయాలని కోరారు. ‘యాప్ రుణాల పేరుతో వేధించే వారిని ఇళ్లకు వస్తే కట్టేయండి’ అని సూచించారు. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరుతో హైదరాబాద్‌లో ఆక్రమణలు తొలగిస్తున్నారని అదే తరహాలో ఎపిలో కూడా చేయాలని చంద్రబాబుకు సూచించారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఆందోళన చేయనున్నట్లు చెప్పారు.



# ఆగని వర్షం-ఆగిన జనజీవనం

(మొదటిపేజీ తరువాయి)

జాతీయ రహదారిపై, బెంజ్ సర్కిల్ వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయాయి. నగరంలోని ప్రధాన రోడ్లపై మోకాలి లోతు నీళ్ళు చేరాయి. ఎస్కార్ట్ వాహనాలను ముందస్తు అనుమతి లేకుండా నగరంలోకి అనుమతించకూడదని సూచనలు చేశారు. బెంజ్ సర్కిల్ నుంచి ఆటో నగర్ వరకు ఎంజీ రోడ్డుపై వాహనాలు నిలిచిపోయాయి. ప్రధాన కూడళ్లలో ఫైర్ ఇంజన్ లతో నీళ్ళు తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారు. పాతబస్తీలో ఔట్ ఫాల్ డ్రెయిన్ పొంగడంతో ఇళ్లలోకి చేరిన నీరు చేరాయి. నిడమానూరు నుంచి టంకసాల వరకు జాతీయ రహదారి పూర్తిగా నీట మునిగింది.

### జలదిగ్బంధంలో నూజివీడు ....
### - నీటిలో చిక్కుకున్న 50 ఇళ్లు

**నూజివీడు (సూర్య వాస్తవం):** ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలో దుర్గ గుడి వద్ద పెద్ద చెరువుకు గండి పడింది. పెద్ద చెరువు నీటితో 50 ఇళ్లు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పది మంది స్థానికులు ఇళ్లల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారు. గృహ నిర్మాణ, సమాచారం, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి , ఏలూరు జిల్లా ఎస్పీ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ మధ్యకాలంలో ఎన్నడూ పడని వర్షం పడిందని మంత్రి పేర్కొన్నారు. నీరు వచ్చే కాలువలను పూర్తిగా ఆక్రమణలు చేయడం వల్ల ఇటువంటి వరద రోడ్డుకు ప్రవహిస్తుందని మంత్రి పార్థసారథి వెల్లడించారు.పోలీసులు చాకచక్యంగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన సూచించారు. ఇబ్బందులు పడ్డారు కానీ ప్రాణ నష్టం ఏమి జరగలేదని ఆర్డీవో భవాని శంకరి చెప్పారు.





















Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

# సంపాదకీయం

## సినిమాలపై రాజకీయాలా..!

నటి కంగనా రనౌత్ ఉన్నచోటుకు వివాదాలు వస్తాయో లేక వివాదాలను వెతుకుంటూ కంగనా వెళ్తారో కానీ.. కంగనా, కాంట్రవర్శీలు ఎప్పుడూ కలిసే ఉంటాయి. తాజాగా ఆమె స్వీయదర్శకత్వంలో నటించిన ఎమర్జెన్సీ మూవీ..వివాదాలకు కేరాఫ్‌గా మారింది. నిత్యం వివాదాలతో సహవాసం చేసే కంగనా.. ఎమర్జెన్సీ మూవీతో మారోసారి కంట్రావర్సీకి కేరాఫ్‌గా మారారు. ఈ మూవీని ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకుంటామని ఓ వర్గం హెచ్చరిస్తుంటే.. కంగనా మాత్రం తగ్గేదే లేదంటూ కౌంటర్ ఇస్తున్నారు. మరోవైపు తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల్లో "ఎమర్జెన్సీ" మూవీని బ్యాన్ చేసే దిశగా అడుగులు పడుతున్నాయి.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితం ఆధారంగా "ఎమర్జెన్సీ" మూవీని తెరకెక్కించారు. ఇందులో కంగనా రనౌత్ కథానాయిక. అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి కీలక పాత్రలు పోషించారు. సెప్టెంబర్ 6న మూవీని విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. అయితే ఈ చిత్రంలో తమని తప్పుగా చూపించారని సిక్కులు ఆరోపిస్తున్నారు. ఈ సినిమా రిలీజ్‌పై బ్యాన్ విధించాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు సినిమాను రిలీజ్ చేస్తే చంపేస్తామంటూ కంగనకు బెదిరింపులు కూడా వస్తున్నాయి. అయితే ఎన్ని ఆరోపణలు ఎదురైనా.. బెదిరింపులు వచ్చినా భయపడే ప్రసక్తే లేదంటున్నారు కంగనా. ఎట్టి పరిస్థితుల్లోనూ సినిమాను రిలీజ్ చేసి తీరుతానని, ఎవరు అడ్డుకుంటారో చూస్తానంటూ కౌంటర్ ఇస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికి బాలీవుడ్ నుంచి తనకు మద్దతు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కంగనా. బాలీవుడ్‌లో టాలెంట్ ఉన్నవారికి ఎలాంటి గుర్తింపు లభించదని, ఇదొక నిస్సాహాయ ప్రదేశమని సంచలన వ్యాఖ్యలు చేశారు. కంగనా తెరకెక్కించిన ఎమర్జెన్సీ చిత్రాన్ని.. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇందిరాగాంధీ కుటుంబాన్ని ప్రజలకు దూరం చేయాలని ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని, కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. కాంగ్రెస్‌ను నేరుగా ఎదుర్కోలేక కంగనా రూపంలో బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపిస్తున్నారు హస్తం పార్టీ నేతలు.కెరీర్ ఆరంభంలో ఆఫర్స్ లేక తాను తీవ్ర ఇబ్బందులు పడ్డానని, ఓ దశలో విదేశాలకు కూడా వెళ్లిపోవాలనుకున్నానంటూ కామెంట్స్ చేశారు. అలాగే తన సినిమాకు ఇంకా సెన్సార్ సర్టిఫికేట్ రాకపోవడంపై కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు కంగనా. తన సినిమా కోసం ఎలాంటి పోరాటం చేయడానికైనా సిద్ధమేనని..అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని ప్రకటించారు.యాక్టర్ నుండి పొలిటిషియన్‌గా మారిన కంగనాకు వివాదాలు కొత్త కాదు. బంగ్లాదేశ్ ఆందోళకారులతో రైతులను కంగనా పోల్చడంపై ఇటీవల దుమారం చెలరేగింది. గతంలో కూడా సాగు చట్టాలను వ్యతిరేకించిన వాళ్లను, ఉగ్రవాదులతో పోల్చారు కంగనా. రైతుల నిరసనల వెనుక విదేశీ కుట్ర ఉందంటూ ఆరోపించారు. ప్రభాస్ ఏక్ నిరంజన్ తో మనకు పరిచయమైనా పూర్తిగా హిందీ సినిమాలకే పరిమితమైన కంగనా రౌనత్ క్రిష్ దర్శకత్వం వహించిన మణికర్ణికతో మనకు మరింత దగ్గరయ్యింది. ఫైర్ బ్రాండ్ గా పేరున్న ఈ ఉంగరాల జుత్తు అమ్మాయి స్వంతంగా డైరెక్ట్ చేసిన మూవీ ఎమర్జెన్సీ. సెప్టెంబర్ 6 విడుదల కావాల్సిన ఈ చిత్రానికి వివాదాలు చుట్టుముట్టాయి. ఇందిరాగాంధీ 1975 నుంచి 1977 వరకు విధించిన అత్యయిక పరిస్థితి దేశంలో తీవ్ర అలజడికి దారి తీసింది. పౌర హక్కులను అడ్డుకునే చట్టం కావడంతో పాటు ఎన్నికలను సైతం నిలిపేసే వ్యవస్థను తేవడంతో ఒక్కసారిగా కలకలం రేగింది.ఎమర్జెన్సీ నడిచిన 21 నెలల పాటు ఎదురుకున్న ఆనాటి స్థితిగతులను కళ్ళకు కట్టినట్టు చూపాలనే ఉద్దేశంతో కంగన రౌనత్ దాన్ని అదే టైటిల్ తో తెరకెక్కించింది. అప్పట్లో పలు వివాదాలకు కేంద్ర బిందువుగా నిలిచిన ఇందిరాగాంధీ కొడుకు సంజయ్ గాంధీ గురించి కూడా ఇందులో కీలక ప్రస్తావన ఉందట. సదరు నటుడికి బెదిరింపు కాల్స్ వచ్చాయి. సహజంగానే కాంగ్రెస్ పార్టీ నుంచి ఈ సినిమా పట్ల తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. పలు మైనారిటీ వర్గాలతో పాటు పంజాబ్ కు చెందిన కుల సంఘాలు ఎమర్జెన్సీని నిషేదించాలని అర్జీలు పెట్టుకున్నాయి. సెన్సార్ బోర్డు సైతం ఇందులో సున్నితత్వాన్ని గుర్తించింది.గతంలో ఇదే తరహాలో ఇందూ సర్కార్ అనే మూవీ వచ్చింది. కానీ స్టార్ క్యాస్టింగ్ లేకపోవడంతో పాటు తీసిన విధానం ఆసక్తికరంగా లేకపోవడంతో ఫ్లాప్ అయ్యింది. అందుకే ఎక్కువ కాంట్రావర్సికి చోటు దక్కలేదు. కానీ ఇప్పుడు కంగనా రౌనత్ లాంటి పేరున్న ఆర్టిస్ట్ తీయడంతో ఎక్కడ లేని ప్రచారం వచ్చేసింది. అధికారంలో ఉన్నది బిజెపి ప్రభుత్వం కాబట్టి క్లియరెన్స్ వస్తుందనే కామెంట్ల నేపథ్యంలో ఒకవేళ వివాదం కోర్టు మెట్లు ఎక్కితే ఎలాంటి తీర్పు వస్తుందో చూడాలి. మోక్షం దక్కించుకుని బయటికి వచ్చాక నిజంగా ఊహించినట్టు వివాదాస్పద అంశాలు ఉంటే మాత్రం కంగనాకు ఇబ్బందే.కేంద్ర తీసుకున్న చర్యల వల్లే పరిస్థితి అదుపులో ఉందని, లేకుంటే దేశంలో బంగ్లాదేశ్ తరహా పరిస్థితికి దారి తీసేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు కంగనా.కంగనా వ్యాఖ్యలతో భగ్గుమన్నారు కాంగ్రెస్ నేతలు. రైతులను ఉగ్రవాదులతో పోల్చిన కంగనాను, బీజేపీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. దీంతో రంగంలోకి దిగిన బీజేపీ హైకమాండ్.. కంగనా వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదని వివరణ ఇచ్చింది. రైతులపై కంగనా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ, భవిష్యత్‌లో ఇలాంటి కామెంట్స్ చేయవద్దని హెచ్చరించింది. ఆ వివాదం సద్దుమణిగిందో లేదో, ఎమర్జెన్సీ మూవీతో మరోసారి కాంట్రవర్సీలో చిక్కుకున్నారు నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్.ఎట్టి పరిస్థితుల్లోనూ సినిమాను రిలీజ్ చేసి తీరుతానని, ఎవరు అడ్డుకుంటారో చూస్తానంటూ కౌంటర్ ఇస్తున్నారు.

# అమ్మో..జగనన్న కాలనీలు

◆ ఊరికి దూరంగా కట్టిన ఇళ్లు ◆ ఇళ్లల్లో చేరేందుకు లబ్ధిదారుల విముఖత ◆ కూటమి ప్రభుత్వం నిర్ణయంపై ఉత్కంఠ

**శ్రీకాకుళం-సూర్య వాస్తవం:**



శ్రీకాకుళం జిల్లాలో సగానికిపైగా జగనన్న కాలనీలు నివాసయోగ్యంగా లేక ఖాళీగా ఉండిపోయాయి. ఊరికి దూరంగా కట్టిన ఈ ఇళ్లలో చేరేందుకు లబ్ధిదారులు విముఖత చూపుతున్నారు. 'నవ రత్నాలు–అందరికీ ఇళ్లు' పేరుతో వైఎస్‌ఆర్ జగనన్న ఇళ్ల పథకానికి 2021లో శ్రీకారం చుట్టింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మందికి ఇళ్ల నిర్మాణం చేపట్టింది. రెండు దశల్లో ప్రారంభించిన ఈ పథకంలో భాగంగా నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో ఇళ్లులేని పేదల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. అర్హులైనవారిని గుర్తించి జాబితాలు రూపొందించారు. ఆ మేరకు ఎక్కడ ఎంత మందికి ఇళ్లు ఇవ్వాలో గుర్తించి ఆ మేరకు ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి లే అవుట్లు అభివృద్ధి చేశారు. పట్టణ, నగర ప్రాంతాల లబ్ధిదారులకు ఒకటింపావు సెంటు, గ్రామీణ లబ్ధిదారులకు సెంటు చొప్పున స్థలాలు కేటాయించి లే అవుట్లు వేశారు. ఒక్కో ఇంటికి ప్రభుత్వ సబ్సిడీ రూ.1.80 లక్షలు ఇవ్వగా, నిర్మాణానికి అయ్యే మిగతా మొత్తాన్ని బ్యాంకుల ద్వారా ప్రభుత్వమే రుణాలు ఇప్పించే ఏర్పాటు చేసింది. ఆ మేరకు కేటాయించిన ప్లాట్లలో లబ్ధిదారులను పెట్టి జియోట్యాగ్ కూడా చేయించి, దస్తావేజులు కూడా ఇచ్చారు. లబ్ధిదారుడి వెసులుబాటును బట్టి ప్రభుత్వమే నిర్మించిఇవ్వడం లేదా లబ్ధి దారులే సొంతంగా నిర్మించుకునే అవకాశంఇచ్చింది. ఆ మేరకు శ్రీకాకుళం జిల్లాలో 790 లే అవుట్లలో 33,285 ఇళ్లు మంజూరు చేశారు. వీటిలో 708 లే అవుట్లలోనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. అయితే వీటిలోనూ చాలావరకు అసంపూర్తిగానే ఉన్నాయి. 8846 ఇళ్లు మాత్రమే ఇప్పటివరకు పూర్తి అయ్యాయని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.

జగనన్న కాలనీల్లో చాలా వాటిలో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమైనా పూర్తి అయిన వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పటికీ కనీస సౌకర్యాలు కల్పించకపోవడం వల్ల లబ్ధిదారులుఆసక్తి చూపడంలేదు. జనావాసాలకు దూరంగా కొండలు, గుట్టల సమీపంలో లే అవుట్లు వేయడం వల్ల తాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ వంటి సౌకర్యాలన్నింటినీ కొత్తగా కల్పించాల్సిన పరిస్థితి. కానీ అధికారులు ఆ పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయడంలో విఫలమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చాలా కాలనీల్లో చిన్నపాటి వర్షా లకే నీటితో నిండిపోయి, అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఇక ఎక్కడో దూరప్రాంతాల నుంచి విద్యుత్ లైన్లు పొడిగించి కాలనీలకు కరెంటు ఇవ్వడం అనేక సమస్యలతో కూడుకున్నది కావడంతో చాలా కాలనీల్లో మెయిన్ లైన్లు వేయడంలోనే జాప్యం జరుగుతోంది. అవి పూర్తి అయితే తప్ప ఇంటింటికీ కనెక్షన్ ఇచ్చే అవ కాశం ఉండదు. అలాగే రోడ్లు, కాలువల నిర్మా ణాలు నత్తనడకన సాగుతున్నాయి. లావేరు మండలం బెజ్జిపురం గ్రామంలో 114 ఇళ్లతో కాలనీ ఏర్పాటు చేయగా ఇప్పటికీ అక్కడ 40 ఇళ్ల నిర్మాణం పూర్తి కాలేదు. వర్షం పడితే కాలనీ చెరువులా మారిపోతోందని లబ్ధిదారులు చెబుతున్నారు. నరసన్నపేట మండలం ఉర్లాంలో పంట పొలాలకు వెళ్లే గోర్జి మార్గంలో ఆక్రమణలు తొలగించి లే అవుట్ వేశారు. అక్కడ 55 మందికి ఇళ్లు మంజూరు కాగా 45 మంది నిర్మాణాలు పూర్తి చేసి నివాసం ఉంటున్నారు. అయితే రహదారిని అభివృద్ధి చేయకపోవడం, మురుగు కాలువలు నిర్మించకపోవడంతో వర్షాలు పడినప్పుడు నానా అవస్థలు పడుతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు.

శ్రీకాకుళం రూరల్ మండలం పాత్రుని వలసలో 200 ఇళ్లతో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో 15 కుటుంబాలే నివాసం ఉంటున్నాయి. ఈ కాలనీకి కూడా కాలువలు, రోడ్లు లేవు. శ్రీకాకుళం రూరల్ మండలం వాకలవలస జగనన్న కాలనీలో 1780 మందికి ఇళ్లు కేటాయించగా కేవలం వంద కుటుంబాలే నివాసం ఉంటున్నాయి. మరో వంద కుటుంబాలు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశా లకు సిద్ధమైనా వర్షాలకు కాలనీ అంతా జలమయం కావడంతో వెనుకంజ వేశారు.దూరాభారంతో అమ్మకాలులబ్ధిదారులను మరో కీలక సమస్య ఇబ్బందిపెడుతోంది. జిల్లాలోని మెజారిటీ కాలనీలను కొండలు, గుట్టలు, లోతట్టు ప్రాంతాల్లో కాలనీ లేఅవుట్లు వేశారు. దాదాపు అవన్నీ జనావాసాలకు,ఊళ్లకు దూరంగా ఉన్నాయి. అదే సమయంలోఇళ్లు మంజూరైన వారిలో అధికశాతం పేదవర్గాలకు చెందినవారే. ఊళ్లలో చిన్నాచితకాపనులు చేసుకుని పొట్టపోసుకునేవారే. ఇప్పుడువారందరూ ఊరికి దూరంగా ప్రభుత్వం ఇచ్చినఇళ్లలోకి వెళితే ఉపాధి కోల్పోయే ప్రమాదముంది.ఉపాధి కోసం రోజూ ఆ కాలనీల నుంచి ఊళ్ల లోకి రావాలంటే దూరాభారం, ఖర్చులతోకూడుకున్నది కావడంతో ఉపాధి వదులుకుని ఆఇళ్లలో చేరేందుకు చాలామంది లబ్ధిదారులు ఇష్టపడటం లేదు. అదే సమయంలో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నిర్దేశించి యూనిట్ కాస్ట్ ఏమాత్రం సరిపోవడంలేదు. అలాగే సబ్సిడీ పోనుమిగతా మొత్తాన్ని నెలవారీ వాయిదాల్లో చెల్లించడం కూడా భారమేనని లబ్ధిదారులు భావిస్తున్నారు. చాలామంది జగనన్న ఇళ్లను అమ్మేసుకుంటున్నారు.

సగం నిర్మించి వదిలేసినఇళ్లను, తమకు కేటాయించిన స్థలాలను బేరం పెట్టి అమ్మేస్తున్నారు. శ్రీకాకుళం నగరానికి సమీపంలోఉన్న ఎచ్చర్ల మండలం కుశాలపురం పారిశ్రామికవాడ వెనుక 80 మంది లబ్ధిదారులకు ఇళ్లుమంజూరు చేయగా అక్కడ చాలామంది మధ్యవర్తుల ద్వారా వాటిని విక్రయించేస్తున్నారు. కాగాఅర్హతలు లేకపోయినా పరపతితో, బోగస్ పత్రాలతో ఇళ్లు పొందినవారిలో ఎక్కువమంది వాటిని అమ్మేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది .కుశాలపురంలోనే కాకుండా జిల్లాలోని దాదాపుఅన్ని కాలనీల్లోనూ విక్రయాలు కొనసాగుతున్నాయి. దళారులు ఇదే పనిలో నిమగ్నమైకమీషన్ల రూపంలో పెద్ద ఎత్తున సంపాదించుకుంటున్నారు. ఎన్నికల్లో వైకాపా ఓడిపోయి ఎన్డీయేకూటమి ప్రభుత్వంలోకి రావడంతో అసంపూర్తిగా ఉన్న జగనన్న కాలనీల పరిస్థితి డోలాయమానంలో పడింది. లబ్ధిదారులు ఇళ్లు అమ్మేసుకుంటున్నారన్న ఫిర్యాదులు సైతం ప్రభుత్వానికిఅందుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీల విషయంలో ఎలాంటి నిర్ణయంతీసుకుంటుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

# ముగ్గురు ఎంపీలు క్లారిటీ ఇచ్చేశారు

**విజయవాడ-సూర్య వాస్తవం**




వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గడ్డు పరిస్థితి నడుస్తోంది. ఇద్దరు రాజ్యసభ ఎంపీలు పార్టీతో పాటు రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. దీంతో వారి బలం 9కి పడిపోయిదంది. ఈ తొమ్మిది మందిలోనూ ఆరేడుగురు పార్టీ మారిపోతారని విస్తృత ప్రచారం జుగుతోంది. ఈ ప్రచారాన్ని ఖండిస్తూ ముగ్గురు ఎంపీలు ప్రకటనలు విడుదల చేశారు. తాము ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ మారబోమని ప్రకటించారు. వారు ముగ్గురు ఎవరంటే విజయసాయిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆర్ . కృష్ణయ్య. వైసీపీకి రాజీనామా చేయబోయే ఎంపీల్లో పిల్లి సుభాష్ చంద్రబోస్ పేరు కూడా జోరుగా వినిపించింది. ఆయన వైసీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తామెవరం వైసీపీని వీడేది లేదని స్పష్టం చేశారు. తమకు జగన్ ఎలాంటి అన్యాయం చేయలేదన్నారు. తాను రాజీనామా చేసినా సీటు మళ్లీ వైసీపీకి రాదని అలాంటప్పుడు రాజీనామా చేయడం కూడా ద్రోహమేనన్నారు. వైసీపీకి తాము ద్రోహం చేయబోవడం లేదన్నారు. 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు పిల్లి సుభాష్ తో పాటు మోపిదేవి వెంకటరమమలు వారి వారి నియోజకవర్గాల్లో ఓడిపోయినప్పుడు జగన్ మంత్రి పదవులు ఇచ్చారు. అయితే కొద్ది రోజులకే శాసనమండలిని రద్దు చేస్తున్నామని చెప్పి వారితో రాజీనామాలు చేయించి రాజ్యసభ పదవులు ఇచ్చారు. అటు మండలిని రద్దు చేయలేదు.. వీరు రాజీనామా చేసిన ఎమ్మెల్సీ సీట్లు వేరే వారికి ఇచ్చారు. ఇటీవల రామచంద్రాపురం నియోజకవర్గం నుంచి తన కుమారుడికి టిక్కెట్ కోసం పిల్లి సుభాష్ పట్టు బట్టి సాధించుకున్నారు. అయితే ఆయన విజయ సాధించలేదు. తెలంగాణకు చెందిన ఆర్. కృష్ణయ్య కూడా వైసీపీని వీడే ప్రశ్నే లేదని స్పష్టం చేశారు. ఆయనకు కూడా వైసీపీ రాజ్యసభ సభ్యత్వాన్ని ఇచ్చింది. ఏపీకి ఎన్నికల సమయంలో ఆయన ప్రచారం చేశారు. అయితే వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొనరు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పని చేశారన్న ప్రచారం ఉంది. ఆయన కూడా వైసీపీకి గుడ్ బై చెప్పి.. టీడీపీ లేదా బీజేపీలో చేరుతారన్న ప్రచారం ఊపందుకుంది. గతంలో ఆర్.కృష్ణయ్య టీడీపీలోనే ఉండేవారు. ఎల్బీనగర్ నుంచి ఎమ్మెల్యేగా పని చేశారు. తర్వాత వైసీపీలో చేరారు. అయితే తన గురించి తెలిసిన వారెవరూ పార్ట మారుతారని చెప్పరని ఆయన అంటున్నారు. విజయసాయిరెడ్డి కూడా తాను పార్టీ మారడం లేదని సోషల్ మీడియాలో ప్రకటించారు. నిజానికి విజయసాయిరెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారం జరగలేదు. కానీ ఆయన వివరణ ఇచ్చారు. మరో వైపు ఆళ్ల అయోధ్య రామిరెడ్డితో పాటు మరికొంత మంది పార్టీ మారుతారన్న ప్రచారం ఊపందుకుంది. వారితో కూడా వివరణ ప్రకటనలు ఇప్పించాలని వైసీపీ నేతలు భావిస్తున్నారు.

# రాజకీయాలకతీతంగా పని చేయాలి





కడప - సూర్య వాస్తవం ప్రతినిధి : వక్ఫ్ ఆస్తులను కాపాడుకునేందుకు రాజకీయాలకతీతంగా పనిచేయాలని రాష్ట్ర ముతవల్లి అసోసియేషన్ ప్రెసిడెంట్ కె ఎం షకీల్ షఫీ అన్నారు. కడప నగరంలోని మానస ఇన్ హాల్లో ఏర్పాటుచేసిన ముతవల్లి ల మేనేజింగ్ కమిటీల చర్చా వేదిక నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గతంలో దేవాలయాలు చర్చిలు మసీదులు రాజకీయాల కతీతంగా ఉండేవని అన్నారు. ప్రస్తుతం రాజకీయ జండాను పులుముకొని వక్ఫ్ భూములను కాపాడు కోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ మా భూములు పోతున్నాయని కోర్టుకు వెళ్లినప్పటికీ కోర్టు ఆర్డర్ ఇచ్చినప్పటికీ ప్రొసీడింగ్ ఇచ్చేందుకు ప్రభుత్వాలు, అధికారులు ఇచ్చే స్థితిలో లేవన్నారు. ఇలా ఉంటే మళ్లీ చట్ట సవరణ అంటున్నారని ఈ చట్ట సవరణలో ఏమవుతుందో చూడాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న చట్టాలనే అమలు చేయలేకపోతున్నాం మళ్ళీ కొత్త చట్టాలు తీసుకొస్తున్నాం అంటున్నారు వీటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇటువంటి సమస్యలను పరిష్కరించేందుకు మనమందరం సమావేశమయ్యామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉభయదుల్లా సాహెబ్, కడప ఉమ్మడి జిల్లాలు మసీదు కమిటీ ప్రెసిడెంట్స్, దర్గా ముతవల్లిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

### - హాజరైన టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట - సూర్యవాస్తవం: రాజంపేట నియోజకవర్గంలో ఊటుకూరు పంచాయతీ సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసిన చమర్తి జగన్ మోహన్ రాజు ముందుగానే పింఛన్ పంపిణీ చేయడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఈఓఆర్డి శివప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, వెల్ఫేర్ అసిస్టెంట్ రాణి, పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు ఆర్.సతీష్ కుమార్ రాజు, మలిసెట్టి సుబ్బరాయుడు, కర్ణాటకం చెంగల్ రాయుడు, సాలువ కొండయ్య, సుబ్రహ్మణ్యం రాజు, పెంచల్ రాజు, కృష్ణంరాజు, వేల్పుల బాల, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## సేవే మార్గం.. సేవే ధ్యేయం

### - స్ప్రెడ్ స్మైల్స్ చారిటబుల్ ట్రస్ట్



కడప - సూర్య వాస్తవం: సమాజంలో బాధ్యతగల పౌరులుగా తమ వంతు తాము వీలైనంత సేవ చేయాలని స్ప్రెడ్ స్మైల్స్ కో ఫౌండర్ తన్మైసాయ్ అన్నారు. స్ప్రెడ్ స్మైల్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి సంయుక్త ఆధ్వర్యంలో 86 పిల్లలకి నూతన టీషర్టుల పంపిణీ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కాలంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు వచ్చి సేవే మార్గం సేవే ధ్యేయంగా తమకు వీలైనంత సమాజ సేవ చేయాలని తమ వంతు సహకారం అందించిన నవ్య, జైన్, నవీన్, చరిత, సుప్రియ, నందిని, సాగర్, నంధా కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో భాగంగా జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవ స్థాపకుడు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు రావాలని అలా ప్రతి ఒక్కరు సేవకై నడుం బిగించినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమవు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ అయినా ఆయేషా, కాశి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రభుత్వం అండతో నిరాశ్రయులకు లబ్ధి

### - శాసన సభ్యులు ఆరవ శ్రీధర్



రైల్వేకోడూరు- సూర్య వాస్తవం: ఆంధ్ర రాష్ట్రంలో నిరాశ్రయులకు ఉమ్మడి ప్రభుత్వం ఎంతో అండగా ఉంటామని రైల్వే కోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్ అన్నారు. పట్టణంలో శనివారం కొత్త బజారు, ఉంగరాల నగర్‌లో ఆయన ముందస్తు పెన్షన్లను నిరాశ్రయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలలో అంచెల అంచలగా ప్రజలకు అందజేస్తున్నదని ఆయన అన్నారు. గతంలో కేవలం ఒట్టోట్టి బూటకపు మాటలతో కాలయాపన చేశారని ప్రస్తుత ప్రభుత్వం అన్నిటికీ దీటుగా చెప్పిన మాటకు కట్టుబడి ప్రజలకు పథకాలను అందజేస్తున్నదని ఆయన అన్నారు. తమ నాయకులు టిడిపి ఇంచార్జ్ రూపానందరెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఐదు మండలాలలో ఇప్పటికే ప్రజల అవసరాలను తీరుస్తున్నామని అన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం చెప్పింది ఒకటైతే చేసేది మరొకటిని ఆయన విమ ర్శించారు. పూర్తిస్థాయిలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఉమ్మడి ప్రభుత్వం విజయవంతంగా పథకాలు అందజేయడంలో సఫలీకృతం అయ్యిందని అన్నారు. ఓబులవారిపల్లె, చిట్వేలి, కోడూరు, పెనగలూరు మండలాలలో ప్రజా సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని ముఖ్యంగా ప్రజల అవసరాలు తీర్చడంలో ముక్కా రూపనంద రెడ్డి నిజాయితీగా పనిచేస్తున్నారని అన్నారు. గతంలో పిలిస్తే పలికే వారే లేరని ప్రస్తుతం సెల్ ఫోన్ల ద్వారా సమాచారం పోతే ముక్కా కుటుంబం స్పందించి మేలు చేస్తున్నదని అరవ శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పరపు అరవింద్, ఉంగరాల బ్రదర్స్, నార్జాల హేమ్ రాజ్, ఆరవ చిన్న, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీబాలశివ డిగ్రీ కళాశాలలో మెడికల్ క్యాంప్ విజయవంతం




మైదుకూరు-సూర్యవాస్తవం: మైదుకూరులోని శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఎస్‌బి సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు, కంటి వైద్య శాల ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎస్బీ సురేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ రవి కళ్యాణ్ మాట్లాడుతూ కడప బెస్ట్ హెల్త్ కేర్ మేనేజర్ హరిప్రసాద్, మైదుకూరు నియోజకవర్గం స్థాయిలో ఉండే బెస్ట్ హెల్త్ కేర్ అసిస్టెంట్ మేనేజర్ రవి, నరసింహ ఆధ్వర్యంలో హెల్త్ కేర్ మీ పొదుపు అంటూ విద్యార్థులు ఆరోగ్య కార్డు ఆరోగ్యకరమైన విద్యార్థిగా ఉండాలంటూ 250 రూపాయలతో బెస్ట్ హెల్త్ కేర్ కార్డు పొందండి అతి తక్కువ రాయితీతో రాష్ట్ర స్థాయిలో ఉన్న హాస్పిటల్లో ఎక్కడైనా విద్యార్థులు హెల్త్ కేర్ కార్డు ద్వారా ఉచిత డాక్టర్ సంప్రదింపులు తగ్గింపు వైద్యులు సందర్శనలు ల్యాబ్ పరీక్ష పై 50 శాతం వరకు తగ్గింపు వైడ్ రేంజ్ నెట్వర్క్ పొందవచ్చునని ఈ సదా అవకాశాన్ని హెల్త్ కేర్ కార్డు విద్యార్థి ఆరోగ్య కార్డును పొందడం వల్ల విద్యార్థులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఇందులో భాగంగా బాలశివ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో మరియు హెల్త్ కేర్ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి హాస్పిటల్ డాక్టర్ కె హరికృష్ణ ఫెలోషిప్ ఇన్ ఫేషియల్ కాస్మోటిక్ అండ్ క్లినికల్ కాస్మోటాలజీ స్కిన్ హెయిర్ ఫేషియల్ కాస్మోటాలజిస్ట్, డాక్టర్ ఎస్ బి ఇంద్రజ కాస్మోటిక్ డెంటల్ సర్జన్ మైదుకూరు బద్వేల్ రోడ్డు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని, అభిలాష్ నేత్ర వైద్యశాల సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ సెంటర్ డాక్టర్ ఎస్ గురుమూర్తి కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎస్ గురు అభిలాష్ గాంధీ రోడ్డు ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విద్యార్థులకు మెడికల్ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, వేణుగోపాల్, నాయక్, విజయ్, శేఖర్, మహబూబ్ బాషా, గంగులయ్య ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తనపై అసత్య ఆరోపణలు తగవు

### - ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం: తనపై అసత్య ఆరోపణలు చేయడం తగదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి అన్నారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాల యంలో విలేఖరుల సమావేశంలో మాట్లా డుతూ తాను ఎన్నటికి అసాంఘిక కార్యకలా పాలను నిర్వహించను, తన కుటుంబ సభ్యులు టను కూడా నిర్వహించ నీయనని స్పష్టం చేశారు. ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆయన బావమరిది మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి తనపైన, తన కుటుంబ సభ్యుల పైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వాటిని నిరూపించా లన్నారు. తన రాజకీయ చరిత్రలో ఎన్నడు నేను అవినీతికి పాల్పడలేదని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలోనే ప్రొద్దుటూరులో గుట్కా, మట్కా, క్రికెట్ బెట్టింగ్ అనేక రకాల అసాంఘిక కార్యకలాపాలను నిర్వహించారని గుర్తు చేశారు. ఎన్వీఆర్ఆర్ అనే అక్షరాలు ఉంటే ఆ వాహనం తనదేనా అని ప్రశ్నిం చారు. తన పేరుతో అనేక గ్రామాలలో అనేక మంది పేర్లు ఉంటాయని అంతమాత్రాన అవి తన వాహనాలే అనడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కూడా అసాంఘిక కార్య కలాపాలను వ్యతిరేకి స్తారన్నారు. అసాంఘిక కార్యకలాపాలు ఎవరు చేసిన కచ్చితంగా వారిని చట్టపరంగా శిక్షించాలని పోలీసులను స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ సంద ర్భంగా ఆయన తన క్యాడర్ నాయకులకు, కార్యకర్తలకు ధర్మ బద్ధంగా ఉండాలని అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కోరారు. చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా సహించేది లేదని హెచ్చ రిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి, టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి, కౌన్సిలర్ కమల్ భాష, టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ చౌడం వెంకట కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల సమైక్య సభ్యుల ఎన్నిక



సిద్దవటం- సూర్యవాస్తవం: మండల సమైక్య సభ్యుల ఎన్నిక జరిగినట్లు ఏపిఎం వెంకటేశ్వర్లు తెలిపారు. మండలకేంద్రమైన వెలుగు కార్యాలయంలో శనివారం సిద్ధవటం మండల సమైక్య నందు మహాసభ మహోత్సవం జరగడం జరిగింది. ఈ సందర్భంగా పదాధికారులుగా ఐదు మంది పదాధికారులను ఎన్నుకున్నారు. మండల సమైక్య అధ్యక్షురాలిగా ఎల్లమ్మ, అధ్యక్షు రాలు కార్యదర్శిగా సుజాత, కోశాధికారిగా ఉమామహేశ్వరి, ఉపాధ్యక్షురాలిగా ఓబులమ్మ, ఉప కార్యదర్శిగా జయలక్ష్మి లను ఎన్నుకున్నారు. అలాగే సిద్ధవటం మండల ఈసీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీసీలు, ఎమ్మెస్ అకౌంటెంట్, ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

## రతనాల స్వామికి ప్రత్యేక పూజలు



ప్రొద్దుటూరు- సూర్యవాస్తవం: శ్రావణ మాస చివరి శనివారం సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక బొల్లవరంలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి, పాత మార్కెట్‌లోని రతనాల వెంకటేశ్వర స్వామి, లలితా దేవి (అన్నా చెల్లెలు) ఆలయంలోనూ స్వామి, అమ్మవార్ల మూల విరాట్టులకు విశేష పూజలు నిర్వహించారు. ప్రాతఃకాలం నుండే ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, పూజాద్రవ్యాలతో అభి షేకాలు, అర్చనలు చేశారు. మూలవిరాటు ప్రత్యేకంగా రంగు రంగుల పూలదండలతో, పట్టు వస్త్రాలతో అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించి కాయా కర్పూరాలను సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందచేశారు.

## పేదల సంక్షేమం కోసమే ముందు రోజు పింఛన్ల పంపిణీ



ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం: పేదల సంక్షేమం కోసమే ముందు రోజే పింఛన్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నేడు సెప్టెంబర్ 1 ఆదివారం కావడంతో 31 నే ఫించన్లు పంపిణీ చేయాలని, ఆ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు మండలంలోని గోపవరం పంచాయితీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ ఆచార్ల కాలనీ శ్రీనివాసనగర్ తదితర ప్రాంతాల నందు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆయన సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.

## మండల కంట్రోల్ రూమ్ ఇన్చార్జిలు నియామకం

### - తహశీల్దార్ అరుణకుమారి



**నార్పల -సూర్యవాస్తవం:** జిల్లా వ్యాప్తంగా రెండు మూడు రోజులు భారీ వర్ష సూచన ఉండడంతో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాలతో మండల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఇన్చార్జి లను నియామకం చేసినట్లు తహసిల్దార్ అరుణ కుమారి తెలిపారు. మండలంలో వర్షాల వల్ల ఏదైన సమస్యలు వస్తె వాటిని పరిష్కారం కోసం జిల్లా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి డానికి నార్పల విఆర్ ఓలుకు సమాచారం అందించాలన్నారు. వీఆర్వో వెంకటేశ్వర్రావు (9392668868) ఉదయం 6 నుంచి రెండు గంటల వరకు, వీఆర్వో కీర్తి(9912102519) రెండు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు, వీఆర్వో రామకృష్ణ(7989479838) రాత్రి పది గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు మండల కంట్రోల్ రూమ్ ఇన్చార్జిలుగా ఉంటారని తహసిల్దార్ అరుణకుమారి తెలిపారు. పకృతి విపత్తుల నుంచి బయట పడడానికి ప్రజలు అప్రమత్తాముగా ఉండాలన్నారు.

## వృక్షశాస్త్రం అధ్యాపకుని పోస్టుకు దరఖాస్తు చేసుకోండి



**నార్పల - సూర్య వాస్తవం:** నార్పల ప్రభుత్వ జూనియర్ కళా శాలలో వృక్షశాస్త్రం అధ్యాపకునిగా పని చేయ డానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి.బాలప్ప ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. కళాశాలలో వృక్షశాస్త్రం (బోటని) అధ్యా పకునిగా పని చేయడానికి ఎంఎస్సీలో 50శాతంతో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని సెప్టెంబర్ 2న మధ్యాహ్నం 11 గంటలకు దరఖాస్తులు అందజేయా లన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## శ్రీ సత్యసాయి జిల్లా అడిషనల్ ఎస్పీగా ఆర్ల శ్రీనివాసులు



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** శ్రీ సత్యసాయి జిల్లా అడిషనల్ ఎస్పీగా అర్ల శ్రీనివాసులు నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం పెనుకొండ డీఎస్పీగా పని చేస్తున్న శ్రీనివాసులుకు అడిషనల్ ఎస్పీగా పదోన్నతి కల్పించిన ప్రభుత్వం జిల్లాలోనే పోస్టింగ్ ఇచ్చింది. శాంతి భద్రతల సమస్యలు, తదితర వ్యవహారాలపై ఆయనకు సం పూర్ణ అవగాహన ఉంది. అలాగే ఆయన అందరితో సన్ని హితంగా ఉండడంతో పాటు ఉమ్మడి జిల్లాలో ఆయనకు మంచి పోలీసు అధికారిగా ప్రత్యేక గుర్తింపు ఉంది. జిల్లాలో పోలీసుల సేవల ను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తానని ఆర్ల శ్రీనివాసులు పేర్కొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పని సరిగా ఉంటుందని నెల్లూరు జిల్లా బ్రేక్ ఇన్స్పెక్టర్ బాలమురళీకృష్ణ,సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు. ఐసిడిఎస్ గ్రేడ్ వన్ సూపర్వైజర్ యాలమకూరి హైమావతి పదవి విరమణ స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రేక్ ఇన్స్పెక్టర్ బాలమురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై తమను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి లో జన్మించి విద్యాభ్యాసం పూర్తి చేసి ఇక్కడే ఐసిడిఎస్ ఉద్యోగం పొంది తన తల్లి ఆయాగా, హైమావతి వర్కర్ గా పనిచేస్తూ కామన్ పరీక్షల్లో గ్రేడ్ వన్ సూపర్వైజర్ గా లక్కిరెడ్డిపల్లిలో కొనసాగి ఇక్కడే పదవి విరమణ పొందడం చాలా గొప్ప విషయం అన్నారు. చాగల గుట్టపల్లి లో తల్లి కూతుర్లు ఒకే సెంటర్లో పని చేశారని ఆయన అన్నారు. సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ హైమావతి ఐసిడిస్ ప్రాజెక్టులో 42 సంవత్సరాలు ప్రజలకు ఎన్నో సేవలు అందించిందని ఆమె కొనియాడారు. బిడ్డలను ఉన్నత చదువులు చదివించి గొప్ప ప్రయోజకులను చేసిందన్నారు. ఎంఈఓ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ హైమావతి చిన్నతనంలోనే చాలా కష్టాలు పడి పిల్లలను గొప్ప చదువులు చదివించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ విజయభాస్కర్, హెల్త్ సూపర్వైజర్ రాజేంద్రప్రసాద్, దేవదాసు, జెడ్పీ బాలికల హెచ్ఎం రవణమ్మ ,డాక్టర్ భరత్ కుమార్ అంగన్వాడి సూపర్వైజర్లు సుజాతమ్మ దాద బి అరుణకుమారి సోనీ పద్మ రాణి ఐసిడిఎస్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# విద్యార్థులను భయబ్రాంతులకు గురిచేస్తున్న ఫార్మేటివ్ అసెస్మెంట్



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** రాష్ట్రంలో వెలసిన అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అకడమిక్ షెడ్యూల్‌లో భాగంగా ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు నిర్వహి స్తున్నారు. ఫార్మేటివ్ పరీక్షల మార్కులు సంవత్స రంలో నిర్వహించే పబ్లిక్ పరీక్షలకు కలు పుతారు. దీనివల్ల పరీక్షల ప్రాధాన్యం కల్పించడమే ప్రధాన ఉద్దేశం. బోధకులు వారి బోధనను మెరుగు పరచ డానికి విద్యార్థులు వారి అభ్యాసాన్ని మెరుగు పరచడా నికి ఉపయో గించగలరని కొనసాగుతున్న అభిప్రా యాన్ని అందించడానికి విద్యార్థుల అభ్యాసాన్ని పర్య వేక్షించడం నిర్మాణాత్మక మూల్యాంకనం లక్ష్యం. విద్యార్థులు వారి బలాలు మరియు బలహీనతలు, పని అవసరమైన లక్ష్య ప్రాంతాలను గుర్తించడంలో సహా యపడతాయి. అభ్యాస లక్ష్యాలను సాధించే దిశగా పురోగతిని పర్యవేక్షించడానికి బోధకుడు, విద్యార్థి ఇద్దరినీ అసెస్‌మెంట్ అనుమతిస్తుంది. నిర్మాణాత్మక అంచనా అనేది అపోహలు, పోరాటాలు అభ్యాస అంతరాలను గుర్తించే సాధనాలను సూచిస్తుంది. ఆ అంతరాలను ఎలా మూసివేయాలో అంచనా వేస్తుంది. ఇది అభ్యాసాన్ని ఆకృతి చేయడంలో సహాయపడే ప్రభావవంతమైన సాధనాలను కలిగి ఉంటుంది, అభ్యాసాన్ని మెరుగుపరచడమే లక్ష్యం అని అర్థం చేసుకున్నప్పుడు వారి అభ్యాసంపై మరింత శ్రద్ధ, విద్యా ర్థుల సామర్థ్యాలను కూడా పెంచుతుంది. ఇది రాయడం, క్విజ్‌లు, సంభాషణ మరిన్నింటి ద్వారా తమను తాము అంచనా వేసుకునే విద్యార్థులు, సహచరులు లేదా బోధకు లను కూడా చేర్చవచ్చు. సంక్షిప్తంగా, నిర్మాణాత్మక మూల్యాం కనం ఒక తరగతి లేదా కోర్సు అంతటా జరుగుతుంది నిర్దిష్ట విద్యార్థి అవసరాలకు తోడ్పడే విధానాల ద్వారా అభ్యసన లక్ష్యాలను సాధించడంలో విద్యార్థులను మెరుగుపరచ డానికి ప్రయత్నిస్తుంది. ఇప్పుడు జరుగుతున్న ఫార్మేటివ్ అసె స్మెంట్ పరీక్షలు అందుకు భిన్నంగా పిల్లలను భయ బ్రాంతులకు గురిచేసి, చదువుపట్ల అయిష్టత వ్యక్తం చేసేదిగా ఉంది. ఆరవ తరగతి ఆంగ్ల ప్రశ్నపత్రంలో గ్రామర్ వొకా బులరీ ఎక్కువగా ఉంది, ఆంగ్ల బోధకులకు మాదిరి ప్రశ్నపత్రం కూడా ఇవ్వలేదు. ప్రశ్నపత్రం ఎస్ఈఆర్టి వారు తయారు చేశారు, రాష్ట్రమంతటా ఒకటే ప్రశ్నపత్రం. పిల్లలకు పెట్టే బేస్ లైన్ టెస్ట్ క్షేత్రస్థాయి గుర్తుపెట్టుకుని ఇస్తే మంచి ఫలితాలు రాబట్టవచ్చునని ఆంధ్ర ప్రదేశ్ విద్య పరిరక్షణ కమిటీ సభ్యులు డా. యం. సురేష్ బాబు అంటున్నారు.

# వసుదైక కుటుంబానికి ఆదర్శం హిందూ సోదరులు



**హిందూపురంటౌన్ - సూర్యవాస్తవం:** హిందూపురం పట్టణం లోని మెయిన్ బజార్‌లో నిర్మిస్తున్న జామియా మసీదు నిర్మాణం లో హిందూపురం ముస్లిమేతర హిందూ సోదరులు పాల్గొని మత సామరస్యం పరమత సహనం సోదర భావం వసుదైక కుటుంబానికి ఆదర్శంగా నిలిచారు జామియా మసీదు కమిటీ ముస్లిం మత పెద్దలు నూ రుల్లా ఖాన్.షఫీ. తలహా ఖాన్. బాషా అయూబ్. ఖలీల్. డాల్ఫిన్ ముస్తఫా. సంయుక్త ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో అన్ని సామాజిక వర్గాలు కులాలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునై టెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్ మాట్లాడు తూ మసీదు నిర్మాణంలో కుల మతాలకు అతీతంగా పాల్గొని మత సామరస్యం చాటిన ముస్లిమేతర సోదరులకు జామియా మసీదు కమిటీ ముస్లిం సమాజం తరుపున కృతజ్ఞతలు తెలుపుతూ దేశంలో ప్రతి ఒక్క సోదరుడు అన్ని సామాజిక వర్గాల పండుగలు సంస్కృతులు ఆచారాలను గౌరవించాలని ఒకరి పండుగలలో ఒకరు సహ కారం అందజేసి శాంతి సామరస్య వాతావరణం నిర్మాణం చేయాలని ఒకే తల్లి తండ్రి బిడ్డల్లా అన్నదమ్ముల్లా సఖ్యత సోదర భావంతో కలిసి మెలసి ఐకమత్యం తో జాతీయ సమైక్యత దేశ సుస్థిరత దేశ అభివృద్ధి కోసం ముందడుగు వేయాలని వసుధైక కుటుంబనిర్మాణం కోసం ఆచరణాత్మక రూపం లో ఉద్యమించాలని పిలుపు నిచ్చారు ప్రతి ఒక్కరూ తమ చేతుల మీద సిమెంటు కంకర వేసి నిర్మాణం లో భాగం వహించి హిందూ. ముస్లిం. సిఖ్ ఇసాయీ. భాయీ భాయి అని నినదించారు అనంతరం శాలువాలతో ముస్లిమేతర హిందూ సోదరుల ను ముస్లిం సోదరులు జామియా మసీదు పెద్దలు సన్మానించారు ఈ కార్యక్రమం లో యాగ క్షత్రియ సాధు చెట్టి సంఘం జెఈవెంకట స్వామి బాచి.క్రైస్తవ సంఘం నాగేందర్. ఉదయ్ కుమార్. ఆర్యవైశ్య సంఘం.జేపీకే రాము భగీరథి నవీన్ ఆర్య కటిక సంఘం. నర్సోజీ రావు బంజారా నాయకులు నాయక్. మాదిగ దండోరా ఆంజినేయులు రవి బహుజన సమాజ్ శ్రీరాములు, వాల్మీకి నాయకులు డీ.ఈ. రమేష్ శివశంకర్ నాయి బ్రాహ్మణ సంఘం మూర్తి, ఎరుకల సంఘంశంకర్ అఖిలాంధ్ర పట్టు చేనేత ఏసీ. నాగరాజు కిసాన్ సంఘం సోమశేఖర్ రెడ్డి, బిలాల్ అజమతుల్లా అన్వర్ వైస్‌చైర్మన్ జబీ ఉల్లా అస్లాం, జంశీర్ తదితరులు పాల్గొన్నారు.



## 97 శాతం పింఛన్లు పంపిణీ



**నార్పల - సూర్య వాస్తవం:** మండలంలో వర్షం వస్తున్న సచివాలయం అధికారులు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల 97 శాతం పంపిణీచేసినట్లు ఎంపిడిఓ దివాకర్ తెలిపారు. మండలంలో శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉదయం 5 గంటలకు సచివాలయ సిబ్బంది వర్షాన్ని కూడా లెక్కచేయకుండా పంపిణీ ప్రారంభించి సాయంత్రం 4 గంటల సమయానికి 97శాతం పంపిణీ పూర్తి చేశారు. మండలంలో 8731 పింఛన్ల లబ్ధి దారులకు గాను 8480 పింఛన్లు పంపిణీ పూర్తి చేశారన్నారు. వీరికి 3 కోట్ల 87 లక్షల 98 వేల రూపాయలను పంపిణీ చేశారన్నారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి బుక్కరాయసముద్రం పశుసంవ్ధక శాఖ ఎడి రత్న కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.దివాకర్, తహశీల్దార్ అరుణ కుమారిలు పర్యవేక్షించారని ఎంపీడీఓ తెలిపారు.

## విద్యాకమిటీ చైర్మన్ ఏకగ్రీవ ఎన్నిక




**పామిడి రూరల్-సూర్యవాస్తవం :** పామిడి మండలం గజరంపల్లి గ్రామంలో ప్రభుత్వ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు జరిగాయి. గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయ రాం ఆదేశాల మేరకు ఆయన సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుమ్మ నూరు నారాయణ ఆధ్వర్యంలో ఎంఈఓ, గజరాంపల్లి గ్రామ పెద్దల సమక్షంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఎన్నుకున్న వారినీ గుమ్మనూరు నారాయణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి కార్యకర్తలు, జనసేన సైనికులు పాల్గొన్నారు.



## ఒక రోజు ముందుగానే అవ్వాతాతలకు పెన్షన్ పండుగ

### - జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్

**గుత్తి -సూర్య వాస్తవం:** రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతినెలా 1వ తేదీన పింఛన్లు, జీతాలు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సంక్షేమంలో అన్ని ప్రభుత్వాలకంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రభుత్వం ముందుంటుందని జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గం, గుత్తి పట్టణంలోని 14వ వార్డు నందు పెన్షన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 1వ తేదీ సెలవు కావడంతో ముందుగా 31వ తేదీనే పింఛన్లు ఇస్తున్నాం అని అనంతపురం జిల్లాలో 2,80,000 మందికి 125 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామంటే అది ఒక దారిన్నికుడు చంద్రబాబు వల్ల సాధ్యమని, ఇది నారా చంద్రబాబు నాయుడు దార్శినికతకు నిదర్శమని, రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు తీసుకెళ్తారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లుబీ వార్డ్ ఇన్చార్జులుబీ తెలుగుదేశం బిజెపి మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేయాలి

### - శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి



**రాజంపేట - సూర్య వాస్తవం :** రాజంపేట నియోజకవర్గంలో బాలరాజుపల్లి ప్రాంతం వాసు లకు ఇసుకతో చాలా ఇబ్బంది పడుతు న్నారు. వారికి సరసమైన నాణ్యమైన ధరల తో ఇసుక సరఫరా అందించాలని, అలాగే రాజం పేటకు దగ్గరలోనీ కొన్ని ప్రాంతాలలో గుం డ్లూరు, మందరం, శేషమాంబ పురం, ఇలా రాజంపేటకు దగ్గరలోనీ ఇసుక రీచ్‌లను పరిశీలించి ఏర్పాటు చేయాలని, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్‌కి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ప్రజలకు అందు బాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని తెలియజేశారు.

# ఈ మొక్క చేస్తుంది అద్భుతం

## ఇది ఇంట్లో ఉంటే అందం, ఆరోగ్యం!




**దువ్వూరు– సూర్య వాస్తవం :** ప్రస్తుతం వందలో 90 మంది అనేక అనారోగ్య సమస్యలతో బాధపడు తున్నారు. అనారోగ్య సమస్యల నుంచి బయట పడడానికి ఏం చేయాలనేది తెగ వెతుకుతు న్నారు. మందులతో కాకుండా నేచురల్‌గా ఏ విధంగా ఆరో గ్యా న్ని కాపాడు కోవాలి అన్నది ఇప్పు డు ప్రతి ఒక్కరు ఆలోచిస్తున్న అంశం. అలాంటి వారు ఇంట్లో కొన్ని రకాల ఔషధ మొక్కలను పెంచుకుంటే మనకు కావలసిన 7 ఆరోగ్య ప్రయోజనాలు వాటి ద్వారా పొందవచ్చునని చెబుతున్నారు. ఆయుర్వేద వైద్య నిపుణులు. కలబందతో ఆరోగ్య ప్రయోజనాలు ఇప్పటికే రణపాల మొక్క ప్రయోజనాలను గురించి తెలుసుకున్నాం. రణపాల మొక్కను నిరభ్యంతరంగా ఇంట్లో పెంచుకోవచ్చు ప్రస్తుతం మనం కలబంద మొక్క ప్రయోజనాలను కలబంద ఆరోగ్యానికి అందానికి ఏ విధంగా ఉపయోగపడుతుంది అనే అంశాలను తెలుసు కుందాం. కలబంద ఔషధ మొక్క. కలబందను కాస్మోటిక్స్ లోను, ఆయుర్వేద వైద్య విధానాలలోనూ ఎక్కువగా వాడుతారు. కలబంద మన శరీరంలో అనేక అనారోగ్య సమస్యలను తగ్గిస్తుంది కలబంద అనేక అనారోగ్యాలకు దివ్యౌషధం కలబంద ముఖ్యంగా జీర్ణశక్తిని పెంపొందించడానికి, గుండె ఆరోగ్యానికి, అజీర్ణం వల్ల ఏర్పడే వ్యాధులను అరికట్ట డానికి ఉపయోగపడుతుంది. కాలిన గాయాలకు కలబంద రసాన్ని వాడితే మంచి ప్రయోజనం ఉం టుంది. ఉదయాన్నే పరగడుపున కలబంద గుజ్జును తింటే మన కడుపులో ఉన్న అన్ని రకాల వ్యాధులు తగ్గిపోతాయి. కలబంద గుజ్జుని తినడం వల్ల నోరు శు భ్రం అవుతుంది. కలబంద గుజ్జుతో కీళ్ల నొప్పులు తగ్గుతాయి. కలబందతో జుట్టు, స్కిన్ ఆరోగ్యం. నిగా రింపు కలబందను జుట్టు సంరక్షణకు కూడా ఉపయో గిస్తారు. చుండ్రు తగ్గి జుట్టు నల్లగా మెరిసేందుకు కలబంద ఉపయోగ పడుతుంది. కలబంద గుజ్జును ముఖానికి, ఒంటికి రాసుకుంటే ముఖం పైన, చర్మం పైన ఉన్న టాన్ తొలగిపోయి చర్మం నిగారింపు సొంతం చేసుకుంటుంది. అందుకే కాస్మోటిక్స్ లో కల బందను కచ్చితంగా వాడతారు. కలబంద ఇంట్లో పెంచుకోవాల్సిన ఆరోగ్యానిచ్చే మొక్క సహజసిద్ధమైన చర్మపు మెరుపును కలబంద తిరిగి తీసుకొస్తుంది. పిగ్మెంటేషన్ తొలగించడానికి అన్ని రకాల స్కిన్ కోసం కలబంద బాగా ఉపయోగపడుతుంది. మార్కెట్ లో కలబంద జ్యూస్, కలబంద జెల్ అందుబాటులో ఉంది. కలబంద గుజ్జుతో తయారైన జ్యూస్ ను తాగితే చాలాకాలం అనారోగ్యాలు దరిచేరకుండా ఉండొచ్చు. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న కల బంద నిజంగా ఇంట్లో ఉండాల్సిన చాలా ముఖ్యమైన మొక్క మరెందుకాలస్యం. ప్రతి ఒక్కరూ కలబంద మొక్కను ఇంట్లో పెంచుకోండి.

# అన్నదాత సుఖీభవ పథకం అమలెప్పుడు..?

## - రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, తులసీ రెడ్డి



**వేంపల్లె -సూర్యవాస్తవం:** గత ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారం లోకి వచ్చేందుకు అన్నదాత సుఖీభవ పథకం ప్రధాన కారణం.తమ పార్టీ అధికారం లోకి వస్తె రైతు భరోసా పథకం క్రింద ప్రతి రైతు కుటుంబానికి ప్రతి ఏడాది రు 12,500 ఇస్తామని వైకాపా పార్టీ 2019 ఎన్నికల సందర్భంగా రైతులకు వాగ్దానం చేసింది. అధికారంలోకి వచ్చాక ఒకేసారి 5 వేల రూపాయలు కోతకోసింది.కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6వేలు కలుపుకొని 3 విడతలుగా మే మాసంలో రూ.7500లు, అక్టోబర్‌లో రూ.4వేలు, జనవరిలో 2వేల రూపాయలు ఇచ్చేది. టిడిపి కూటమి ఎన్నికల సందర్భంగా పథకం పేరు మార్చి అన్నదాత సుఖీభవ అని పేరు పెట్టి ప్రతి రైతుకు ఏటా 20వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చిందనీ రైతులు నమ్మి ఓట్లు వేశారు. అధికారం లోకి వచ్చి 80 రోజులయింది. ఖరీఫ్ సీజన్ ముగియబోతోంది....కానీ ఇంతవరకు 20 రూపా యల ఆర్థిక సాయం కూడా చేయలేదనీ తెలిపారు. రైతులు ప్రభుత్వ సాయంకోసం ఎదురు చూస్తున్నారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే అన్నదాత సుఖీభవ పథకం క్రింద అటు రైతులకు,ఇటు కౌలు రైతులకు ఆర్థిక సాయం చేయాలి. స్మార్ట్ మీటర్లు.... గత వైకాపా ప్రభుత్వం వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించాలని 2020 సెప్టెంబర్ 1 న జీవో 22 జారీ చేసిందన్నారు. ఈ జీవో రైతు వ్యతిరేకం. ఉపసంహ రించుకోవాలని కాంగ్రెస్, వామ పక్ష పార్టీలతో పాటు టిడిపి కూడా డిమాండ్ చేసిందన్నారు. టిడిపి మరొక అడుగు ముందుకు వేసి మేము అధికారంలోకి వస్తే జీవో 22ను రద్దుచేస్తాం అన్నారు. ఈ లోపల బిగిస్తే పగుల గొట్టండి అని రైతులకు పిలుపు ఇచ్చింది. హైకోర్టులో పిటీషన్ కూడా వేసిందనీఅధికారంలోకి వచ్చి 80 రోజులైంది. జీవో 22 ఇప్పటికే రద్దు కాలేదన్నారు.జీవో 22ను చంద్రబాబు ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందనీ తెలిపారు.

# పెన్షన్‌దారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - తెదేపా అధికార ప్రతినిధి పి.ముని శేఖర్ రెడ్డి
## - పేదప్రజల సంక్షేమం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం



**మైదుకూరు - సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్ దారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సెప్టెంబర్ నెలలో ఇవ్వవలసిన "యన్ టి ఆర్ భరోసా పెన్షన్" మొత్తాన్ని సెప్టెంబర్ 1 తారీఖున ఆదివారం వచ్చి నందున ఆగస్టు 31 శనివారం ఇవ్వాలని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషించదగ్గ పరిణామమని కడప పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పి.ముని శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజల అవసరాలు, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజాపరిపాలన కొనసాగిస్తుందని చెప్పడానికి "యన్ టి ఆర్ భరోసా పెన్షన్" పంపిణీ చేయడానికి నిర్ణయం తీసుకోవడమే చక్కటి ఉదాహరణ అని మునిశేఖర్ రెడ్డి మీడియాకు తెలియ జేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2019 - 2024 మధ్యకాలంలో ప్రజల అవసరాలు, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఏనాడు ప్రజా పరి పాలన కొనసాగించలేదని, ప్రజల అవసరాలను ఆసరా గా చేసుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పేద ప్రజల రక్తాన్ని జలగలాగా పీల్చుకు తాగారని ముని శేఖర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలన చేయడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి అర్హతలేదని భావించి 2024 మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తీర్పునిచ్చిన విషయాన్ని ముని శేఖర్ రెడ్డి గుర్తుచేశారు. పెన్షన్ దారులు ఏ ఒక్కరి మీద ఆధారపడి బతకకుండా ఉండాలనే ధృడసంకల్పంతో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ పెంచడమే కాకుండా ప్రతినెల ఒకటో తేదీన ఇంటి దగ్గరకే వచ్చి ప్రభుత్వ అధికారులు పెన్షన్ ఇస్తారని ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేస్తున్నారని పెన్షన్ దారుల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబుకు ముని శేఖర్ రెడ్డి కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.

## సాహిత్య డిగ్రీ కళాశాలలో స్వచ్ఛభారత్



**మైదుకూరు - సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గంలోని కాజీపేట మండలం సాహిత్య డిగ్రీ కళాశాల యాజమాన్యం సంజీవరెడ్డి, సాయిరాం రెడ్డి ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల పర్యావరణ పరిశుభ్రతలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సుధాకర్, రాజేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకో వాలని పకృతి పర్యావరణాన్ని రక్షించాలని తెలిపారు.

## ఏకశిలా పట్టాభిరామ స్వామికి ఘనంగా పూజలు



**దువ్వూరు-సూర్య వాస్తవం :** మండల పరిధిలోని మూడిండ్ల పల్లె గ్రామపంచాయతీ లోని పాతూరు గ్రామంలో ఏకశిలా పట్టాభి రామ మండల ఆరాధన మహోత్సవాలు ఘనం గా నిర్వహించారు. శ్రీ సీతారాములను ప్రతిష్ట చేసి ఇరవై ఒక్క రోజు అయిన సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం అష్టోత్తర అనిషా భిషేకం, మూల మంత్ర ఆవాహ ఆవాహిత సర్వదేవత హెూమం అభి షేకం పూర్ణతి హోమ కార్యక్రమాలు నిర్వహిం చారు. వేద పండి తులచే హోమం నిర్వహిం చారు. మధ్యాహ్నం నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు రాత్రికి హరి భజన నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# లబ్దిదారుల ఇళ్ళ వద్ద మొదలైన పెన్షన్ల జాతర



**కడప -సూర్య వాస్తవం ప్రతినిధి :** కడప నగరంలోని 28వ వార్డులో పెన్షన్లను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు పెన్షన్లను అందజేసిన తెలుగుదేశం పార్టీ యువనాయకులు బి.అబ్దుల్లా, అబ్బుజార్, కమాల్, అమీన్ పార్టీ కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు



**వీరబల్లి - సూర్యవాస్తవం :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ వీరబల్లి మండలం మట్లి గ్రామం పంచాయతీ నందు మాండవ్య నది ఒడ్డున వెలసిన శ్రీ కోదండ రామస్వామి ఆలయం నందు నాలుగో శనివారం కావడంతో ఆలయ ధర్మకర్త పురుషోత్తమ నాయుడు కుటుంబ సభ్యులు, మరియు గ్రామ ప్రజలు, మహిళలు, భక్తులు, భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిం చారు. ఆలయ పూజారి శ్రీధర్ స్వామి శ్రీకోదండ రామస్వామి ఆలయంలో శ్రీసీతా,రాముల విగ్రహాలు, లక్ష్మణ, హనుమాన్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదమంత్రాలతో అభి షేకాలు, అర్చనలు చేసి జై హనుమాన్‌ను తమలపాకులు తో ప్రత్యేక అలంకరణ చేసి, మంగళ హారతులతో స్వామివారిని పూజించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చాయ్ దునియా, ప్రిన్స్ ప్యూర్ గోబీ టిఫన్ సెంటర్ ప్రారంభోత్సవం

### - పాల్గొన్న రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు




**రాయచోటి -సూర్య వాస్తవం ప్రతినిధి :** అన్నమయ్య జిల్లా రాయ చోటి పట్టణం కొత్తపేటరోడ్ రామాలయం ప్రక్కన నూతనంగా చాయ్ దునియా, ప్రిన్స్‌ప్యూర్ గోబీ టిఫన్ సెంటర్ యాజమాన్యం పాటుకూరి మధుబాబు అండ్ బ్రదర్స్ ఆహ్వానం మేరకు ప్రారం భోత్సవ వేడుకల్లో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

## కోటపాటి రామకృష్ణ మృతికి రెడ్యం సోదరుల సంతాపం



**మైదుకూరు -సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలం, రావులపల్లె పంచాయతీ, కుమ్మరావుల పల్లెకు చెందిన కోటిపాటి రామకృష్ణ మృతికి వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, వైసిపీ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి లు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్త పరిచారు. రామకృష్ణ అనారోగ్యంతో స్వగ్రామం కుమ్మరావుల పల్లెలో శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. వారి స్వగృహం లో శనివారం ఉదయం రెడ్యం సోదరులు రామకృష్ణ మృత దేహంపై పూల మాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కోటపాటి కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, ధైర్యం, స్థైర్యాన్ని మనో నిబ్బరాన్ని ఇవ్వాలని కోరినట్లు రెడ్యం సోదరులు తెలిపారు.

# జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోండి

## - గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**చిత్తూరు- సూర్యా వాస్తవం, ఆగస్టు 31 :** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడప్ మరియు డి.ఆర్.డి.ఎ సంయుక్తంగా సెప్టెంబర్ నెల 03 వ తేదిన మంగళవారం స్థానిక ప్రభుత్వ ఐటిఐ- చిత్తూరు కళాశాలలో, ఎస్.వి.సి. ఆర్. ప్రభుత్వ డిగ్రీ పలమనేరు కళాశాలలో నిర్వహించే జాబ్ మేళాలని ఉద్యోగ అర్హత కలిగిన యువతీ యువకులు సద్విని యోగం చేసుకోవాలని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ జాబ్ మేళాలకు సంబంధించిన గోడ ప్రతులను శని వారం ఉదయం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని జిల్లాలోని అన్ని పంచాయితీ వార్డ్ సచివాలయాలోని పరిధిలో ఉన్న ఉద్యో గార్థులను గుర్తించి వారికీ సమాచారం చేరవేయాలని కోరారు. అదే విధంగా ఇందులో దాదాపు 10 కం పెనీలు విచ్చేయుచున్నాయని తెలిపారు. కనీస విద్యార్హత 10వ తరగతి నుండి డిగ్రీ ఫెయిల్/పాస్ అయిన 18 సం" నుండి 35 సం" మధ్య వయస్సు కలిగిన స్త్రీ పురుష అభ్యర్థులు హాజరు కావచ్చునని తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యా భివృద్ధి అధికారి యన్. గుణశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాది అధికారి పద్మజ, అదనపు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యం. ఏకాంబరం, జిల్లా ప్లేసేమెంట్ అధికారి చైతన్య , డి.ఆర్.డి.ఎ - ఎ పి యం సెల్వ రాజన్ పాల్గొన్నారు . సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:
చిత్తూరు :- రూపేష్- 9160940479, లోకేష్- 9963561755
పలమనేరు :- సిసింద్రీ- 8465830771, వినోద్- 7672096930.

# ద్విచక్రవాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి




**చిత్తూరు- సూర్యా వాస్తవం, ఆగస్టు 31 :** ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి కోర్టు సిబ్బంది తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని జిల్లా ప్రధానను న్యాయ మూర్తి ఇ.భీమారావు పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక జిల్లా కోర్టులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వెన్నెలతో కలిసి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ద్విచక్రాల వాహనాల పై ప్రయాణించే కోర్టు సిబ్బంది హెల్మెట్ ధరించాలన్న అంశంపై న్యాయాధికారులకు, న్యాయవాదులకు కోర్టు సిబ్బందికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షత హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ప్రయా ణించే కోర్టు సిబ్బంది తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని గౌరవ సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఈ అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింద న్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. చాలా మంది ప్రమాదాలలో ఎవరైతే హెల్మెట్ ధరించక పోవడంతో ఎక్కువ మంది ప్రమాదాల్లో మరణి స్తున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలలో 90 శాతం ద్విచక్ర వాహనం నడిపే వారి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు, కాబట్టి ఈ ప్రమాదాలు నివా రించాలంటే ఈ లాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని హైకోర్టు ఆదేశిం చిందన్నారు. కోర్టు సిబ్బందిని ఒక్కటే కోరడం ఏమిటంటే ద్విచక్ర వాహనంపై ప్రయాణించే కోర్టు సిబ్బంది తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రమాదలలో ఎవరైతే మరణిస్తు న్నారో వారి ప్రాణాలే కాకుండా కుటుంబంలో వారిపై ఆధారపడి జీవిస్తున్న వారి జీవితాలను కాపాడవలసిన బాధ్యత వారి పై ఉందన్నారు. ఒకసారి ఇంటి నుండి బయటికి వెళ్తే ఆ మనిషి తిరిగి వస్తారో రారో తెలియదని, అందువల్ల ఈ ప్రమాదాలు నివారించాలంటే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ అధికారులు, న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై అవగాహన సదస్సు



**రాజంపేట- సూర్య వాస్తవం :** రాజంపేట అన్నమాచార్య యూని వర్సిటీలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మిషన్ లర్నింగ్‌పై మూడు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా ట్రైనర్స్, స్కైడ్ టెక్నాలజీస్ నుంచి స్నేహలతా రెడ్డి, దినేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు డేటా సైన్స్, మిషన్ లర్నింగ్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రస్తుత తరణంలో ఎలా అభివృద్ధి చెందుతుందో క్లుప్తంగా వివరించారు. అలాగే డేటా సైన్స్ తో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టూల్స్‌ను ఉపయోగించి విద్యార్థులచేత ప్రాక్టికల్‌గా చేయించారు. ఈ సదస్సులో వ్యవసాయంలో మొక్కల ఆరోగ్యం, వాతావరణం, డిజిటల్ సమాచారం నిర్వహణ, బ్యాంకింగ్ అప్లికేషన్, డేటా స్టోరేజ్ వంటి అనువర్తనాలు ద్వారా ఎలా అభివృద్ధి చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఏఐడీఎస్ హెచ్ఓడీ డాక్టర్ పి పణీంద్ర కుమార్ రెడ్డి, కో-ఆర్డినేటర్ బి వెంకటేశు గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువతరంపై ఆరుద్ర ముద్ర

## - ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



**మైదుకూరు -సూర్య వాస్తవం**
అభ్యుదయకవిగా శ్రీ శ్రీ తరువాత యువతరం పై ఎక్కువ ముద్ర పడిన కవి ఆరుద్రేనని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. కడప రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో శనివారం సాయంత్రం ఆరుద్ర శతజయంతిని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ కవిగా, పండితునిగా, పరిశోధకు నిగా, నాటక కర్తగా, విమర్శకునిగా, ఆరుద్ర ప్రసిద్ధులని అన్నారు. ప్రధాన కార్యదర్శి జింకా సుబ్ర హ్మణ్యం ఆయన త్వమే వాహంతో మొదలుపెట్టి వందలాది గేయాలు, గేయ నాటికలు, కథలు, నవలలు, పరిశోధక వ్యాసాలు రాశారని, సంగీతం, నాట్యం, చదరంగం పై ఉత్తమ రచనలు చేశారనని, ఆయన రాసిన 14 సంపుటాల సమగ్ర ఆంధ్ర సాహిత్యం ఆరుద్ర పరిశోధనా దృష్టికి పరాకాష్ట యని అన్నారు. ఉపాధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు ప్రసంగిస్తూ ఆరుద్ర రాసిన వేమనవేదం,మన వేమన,వ్యాసపీఠం గొప్ప విమర్శ గ్రంథాలని, రాముడికి సీత ఏమవుతుంది అనేగ్రంథం ఆయన నిశిత పరిశీలనా దృష్టికి తార్కానమని అన్నారు. మరో సభ్యులు పొదిలి నాగరాజు మాట్లాడుతూ సినీ రచయితగా ఆయన మీనా, బందిపోటు గోరంత దీపం, ముత్యా లముగ్గు, ఆత్మగౌరవం, ఆత్మీయులు, మొదలైన సినిమాల్లో అద్భుతమైన పాటలు రాశారన్నారు. డాక్టర్ వెల్లాల వెంకటేశ్వర రాచారి మాట్లాడుతూ ఆరుద్ర రాసిన ఉద్గీత, సాల భంజిక నాటికలు విజయ వంతంగా ప్రదర్శింపబడ్డాయని, ఆంధ్ర విశ్వవిద్యా లయం వారు వారిని కళా ప్రపూర్ణతో సత్కరించారని అన్నారు. కార్యక్రమంలో రచయిత కల్లూరు బాల ఎల్లారెడ్డి, ఉపాధ్యాయురాలు జ్ఞాన దేవి, బాల ఓబయ్య, శివ, మధు తదితరులు పాల్గొన్నారు.

# ముందు రోజు పెన్షన్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుదే

**లక్కిరెడ్డిపల్లి -సూర్య వాస్తవం:** నెల తిరక్క ముందే వృద్ధులకు,వితంతువులకు, వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేనిని మాజీ జడ్పిటిసి రెడ్డయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ మండల యువనాయకుడు యనమల మదన్మోహన్, టిడిపి కార్యదర్శి అంజాద్ అలీఖాన్‌లు పేర్కొన్నారు. మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం, లక్కిరెడ్డిపల్లి, చౌటపల్లె గ్రామాలలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక పెన్షన్లు ఒకరోజు ముందుగానే అందిం చడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పేదవాడికి న్యాయం జరిగేది ఒక తెలుగుదేశం ప్రభుత్వంలో మాత్రమే అని రాబోయే ఐదేళ్లలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు ప్రభుత్వం అందిస్తుందని వారు అన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రామిరెడ్డి ఆరిఫ్లా ముక్తార్ అమీర్ డాక్టర్ షఫినాయక్ గురుస్వామి వెంకటేశ్వర్లు చెల్లి శ్రీనివాసులు చలపతి చక్రాల వెంకట సుబ్బయ్య పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు



# సహాయ కమిషనర్‌గా అవినేని ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



**చిత్తూరు- సూర్యా వాస్తవం, ఆగస్టు 31 :** చిత్తూరు నగరపాలక సంస్థ సహాయ కమిషనర్‌గా అవినేని ప్రసాద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా చిత్తూరు నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ గా నియమితులయ్యారు. సహాయ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అవినేని ప్రసాద్‌కు నగరపాలక అధికారులు పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

# సంక్షేమ పాలన ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యం



**ప్రొద్దుటూరు- సూర్యవాస్తవం:** సంక్షేమ పాలన అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమని ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి అన్నారు. సెప్టెంబర్ 1 ఆదివారం కావడంతో ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆగస్టు 31 న ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కొత్తపల్లె పంచాయితీ అమృతానగర్ 1,2 ఖాదరబాద్ పలు ప్రాంతాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణి కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటో తేదీ ఆదివారం సెలవుదినం కావడంతో ఒక రోజు ముందే పింఛన్ల పంపిణి చేయాలన్న విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలకృష్ణ సినీ స్వర్ణోత్సవ వేడుకలు



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** హిందూపురం శాసనసభ్యులు, టాలీవుడ్ హీరో నందమూరి బాలకృష్ణ సినీరంగ ప్రవేశం చేసి యాభై సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నందమూరి యువ సేవాసమితి ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ యువ నాయకులు జి.సారథి నాయుడు ముఖ్య అతిథిగా, యన్.బి.కె. హెల్పింగ్ హ్యాండ్స్ జాతీయ అధ్యక్షులు అనంతపురం జగన్ ఆదేశాల మేరకు స్థానిక పొట్టిపాడు కూడలి వద్ద వున్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి గజమాలతో నివాళులు అర్పించీ, యాభై సంవత్సరాలు నిండిన సీనియర్ నందమూరి అభిమానులకు శాలువా కప్పి స్వర్ణోత్సవ జ్ఞాపికలు అందజేసి, అలాగే మన ప్రొద్దుటూరుకు గర్వకారణంగా లెజెండ్ చిత్రం 1116 రోజులు ప్రదర్శింపజేసి దక్షిణ భారత చలనచిత్ర రికార్డ్ కు నాంది పలికిన కోనేటి ఓబుళరెడ్డిని ప్రత్యేకంగా సన్మానించి, భారీ కేక్ కట్ చేసి అభిమానులందరికీ పంచిపెట్టారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

## - మరో యువకునికి తీవ్రగాయాలు




**దువ్వూరు-సూర్యవాస్తవం :** కడప కర్నూల్ జాతీయ రహదారిలోని పెద్ద జోన్నవరం క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా మరో యువకుడుకి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామానికి చెందిన షేక్ సిద్దిక్, షేక్ తోపిక్ ఇరువురు యువకులు పొద్దుటూరుకు పని మీద వెళ్లి తిరిగి ఆదివారం తెల్లవారుజామున రెండు గంటలకు ఇంటికి బయలుదేరి వస్తుండగా కడప కర్నూలు జాతీయ రహదారిలోని పెద్ద జోన్నవరం క్రాస్ రోడ్డు వద్ద ముందు వెళుతున్న గుర్తు తెలియని వాహనంను మోటార్ సైకిల్ ఢీకొనడంతో షేక్ సిద్దిక్ (25) అక్కడికక్కడే మృతిచెందగా మరో యువకుడు షేక్ తోపిక్ తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వినోద్ కుమార్ తెలిపారు.

## చంద్రబాబు కర్నూలు జిల్లా పర్యటన రద్దు



**పత్తికొండ (సూర్య వాస్తవం):** చంద్రబాబు కర్నూలు జిల్లా పర్యటన రద్దు అయింది. ఓర్వకల్ లో చంద్రబాబు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాల్సింది. అయితే వాతావరణం కారణంగా నేటి సీఎం చంద్రబాబు కర్నూలు జిల్లా పర్యటన రద్దు అయింది. ముందు పత్తికొండ మండలం పుచ్చకాయలమాడ పర్యటన ఖరారు చేసి ఆ తరువాత రద్దు చేసుకున్నారు సీఎం చంద్రబాబుఓర్వకల్ లో పర్యటన ఖరారు చేసిన అధికారులు వర్షం కారణంగా ఓర్వకల్ పర్యటన కూడా రద్దు చేశారు. ఇక అటు భారీ వర్షాలున్న ప్రాంతాల్లో పెన్షన్ పంపిణీలో సచివాలయ ఉద్యోగులకు వెసులుబాటు కల్పించిన సీఎం చంద్రబాబు భారీ వర్షాలున్న ఆయా ప్రాంతాల్లో ఇబ్బందులుంటే వచ్చే ఒకట్రెండు రోజుల్లో పెన్షన్ పంపిణీ పూర్తి చేయవచ్చన్నారు. పెన్షన్ పంపిణీ విషయంలో సచివాలయ ఉద్యోగులపై ఒత్తిడి తీసుకు రావద్దన్నారు చంద్రబాబు. టార్గెట్లు పెట్టవద్దని కలెక్టర్లకు సీఎం ఆదేశాలు ఇచ్చారు.

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**- కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08514-293903 ను సంప్రదించండి**

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా మరో మూడు రోజులపాటు వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలందరూ అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎడ తెరిపిలేని వర్షాలు కురుసు_్తన్నందున అత్యవసరమైతే తప్ప ప్రజలెవరూ బయటకు రావద్దన్నారు. శిథిలావస్థలో ఉన్న సంక్షేమ హాస్టళ్ళు, పాఠశాల భవనాల కింద విద్యార్థులు ఎవరు నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కూలిపోయే మట్టి మిద్దెల కింద ప్రజలు ఎవ్వరు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తడిసిన కరెంటు స్తంభాలను కూడా ఎవరూ ముట్టుకోరాదన్నారు. కరెంటు తీగలు తెగిపడే ప్రమాదాలు జరగకుండా చూడాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను అధికారులను ఆదేశించారు. వర్షపు నీటితో మ్యాన్ హెూల్స్ బ్లాక్ కాకుండా చూసుకోవ్వాలన్నారు. నదీ పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో కాలువలు, అవుట్ లెట్ లలో చెత్తాచెదారం చేరకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా తాగునీరు ఆహారం కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు అధికారులందరూ స్థానికంగా అందుబాటులో ఉండి చర్యలు చేపట్టాలన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు వాగులు, వంకలలో ప్రజలెవరు దాటకుండా అప్రమత్తం చేయాలన్నారు. పశు సంపద కూడా దాటించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధుల ప్రబలకుండా వైద్య సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులందరూ ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎప్పటికప్పుడు తగు సూచనలు, సలహాలు ఇవ్వడంతోపాటు అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు వస్తే కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08514-293903 కు తెలియజేయాలని ఆమె పేర్కొన్నారు.

## పెట్రోల్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్య



**చిత్తూరు--సూర్య వాస్తవం:** అప్పుల బాధ తల లేక చిత్తూరు నగరానికి చెందిన వ్యక్తి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన పైన కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు 2టౌన్ సీఐ నెట్టి కంటయ్య తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు ఆయన మీడియాకు వెల్లడిస్తూ చిత్తూరు నగరంలోని తేనెబడ్డ ధర్మరాజు గుడి వీధిలో దినేష్ రెడ్డి కార్ పార్కింగ్లో ఓ వ్యక్తి అప్పుల బాధ తల లేక ఉదయం 7 గంటల ప్రాంతంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు అని సీఐ నెట్టి కంటయ్య తెలిపారు. చివరిగా అతని కార్ డ్రైవర్ కి ఫోన్ చేసి అప్పుల బాధ వల్లే తాను చనిపోతున్నట్లు వెల్లడించినట్టు తెలిపారు. దీనికి సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న అన్నారు. ఈ కార్యాలయంలో ఎస్ఐ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### వెనుకబడిన జిల్లాలకు బుందేల్ ఖండ్ తరహా

# ప్రత్యేక నిధులను రాబట్టాలి

**- ముఖ్యమంత్రి కి లేఖ వ్రాసిన బొజ్జా దశరథరామిరెడ్డి**



**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి ఆగస్టు 31:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానాపై ఆర్థిక భారం పడకుండా అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నుండి నిధుల కేటాయింపులు సాధించడంపై క్రియాశీలకంగా వ్యవహరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి అభినందనలు తెలిపారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నిధుల కేటాయింపులు సాధించిన సందర్భంగా రాష్ట్ర సమగ్రాభివృద్ధి, రాయలసీమ సాగునీటిరంగ అభివృద్ధికి కార్యాచరణ చేపట్టాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దశరథరామిరెడ్డి లేఖ వ్రాసారు. ఈ సందర్భంగా శనివారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధిపై మీ క్రియాశీల కార్యాచరణ వలననే కేంద్రం నుంచి నిధుల సమీకరణలో విజయం సాధించారు. అదే స్ఫూర్తితో శిథిలావస్థకు చేరిన రాయలసీమ సాగునీటి రంగాన్ని ముఖ్యమంత్రి గాడిన పెడతారన్న ఆశాభావాన్ని రాయలసీమ సమాజం ఆశిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ యోగ్యమైన భూమిలో 42 శాతం రాయలసీమ ప్రాంతంలో ఉన్నప్పటికీ, రాష్ట్ర సాగునీటి బడ్జెట్ లో కేవలం 15 శాతం నిధులే గత 10 సంవత్సరాలుగా ఖర్చు చేయడంతో నాలుగు దశాబ్దాలుగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులలో ఏమాత్రం పురోగతి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మించిన ప్రాజెక్టుల నిర్వహణకు కూడా నోచుకోకపోవడంతో సాగునీటి ప్రాజెక్టుల ఆధారంగా రాయలసీమలో పంటల సాగు "దినదిన గండం నూరేళ్ళ ఆయస్సు" లాగా కొనసాగుతున్నదనీ, దీనివలన రాయలసీమ సమాజం ఆర్థికంగా, సామాజికంగా తీవ్రంగా నష్టపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి బడ్జెట్ లో 42 శాతం నిధులు రాయలసీమకు కేటాయించడం.
2. రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరచిన వెనుకబడిన జిల్లాల బుందేల్ కండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ నిధులను కేంద్ర ప్రభుత్వం నుండి తక్షణమే సాధించడం.
3. అభివృద్ధి చెందిన ప్రాంతాలతో పాటుగా రాయలసీమ సమానాభివృద్ధి సాధించడానికి, కేంద్ర ప్రభుత్వం అమలు పరిచే ప్రధాన మంత్రి క్రిషి సించాయ్ యోజన నిధులను, రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ పర్పస్ వెహికల్ ద్వారా నిధులను, గ్రాంట్ లను సాధించడం.
4. రాయలసీమ సాంప్రదాయ వనరులైన చెరువుల పరిరక్షణ, నిర్మాణం, వాటిని వాగులు, వంకలు, నదులు, కాలువలతో అనుసంధానం చేపట్టడం. దీనితో పాటు పెన్నా నది పునరుజ్జీవనం, సామాజిక అటవీ అభివృద్ధి, పర్యవరణ పరిరక్షణను చేపట్టడం.

ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో చేపట్టాల్సిన ఈ కార్యక్రమాలకు ప్రత్యేక సాంప్రదాయ వనరుల, పర్యావరణ పరిరక్షణ మిషన్ ను ఏర్పాటు చెయ్యడం లాంటి అంశాలపై క్రియాశీలకంగా నిర్ణయాలు తీసుకుని, తద్వారా రాయలసీమకు ముఖ్యమంత్రి అండగా వుండాలని రాయలసీమ సమాజం ఆశిస్తున్నదని తెలిపారు. అన్ని రకాల వాణిజ్య, ఉద్యానవన పంటలు పండించే, విత్తనోత్పత్తి చేయగలిగే అన్ని వనురులు కలిగి, రాష్ట్రంలో 42 శాతం వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్న రాయలసీమలో సంపద సృష్టికి దోహదపడే పై కార్యక్రమాలను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని లేఖలో ముఖ్యమంత్రికి బొజ్జా విజ్ఞప్తి చేసారు.

## నలుగురు హోంగార్డులకు ఆర్థిక సాయం

- **జిల్లా ఎస్పీ చేతుల మీదుగా రూ.17,37,700 చెక్కులు అందజేత**
- **ఒక రోజు జీతం అందజేసిన జిల్లా హోంగార్డులను అభినందించిన ఎస్పీ**



**అనంతపురం క్రైం- సూర్య వాస్తవం:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో హెూంగార్డులుగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన నలుగురికి జిల్లా ఎస్పీ పి.జగదీష్ రూ. 17,37,700/- ల చెక్కులను అందజేశారు. ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్న హెూంగార్డులు వెంకటసుబ్బమ్మ, నూర్జహాన్, రెహ్మాన్, గంగిరెడ్డిలు పదవీ విరమణ చేశారు. వీరిలో రెహ్మాన్ నిన్న అకాల మరణం చెందడంతో ఆయనకు ఇవ్వాల్సిన రూ. 4,32,000/- ల చెక్కును ఆయన కుటుంబసభ్యులకు ఇంటికెళ్లి అందజేశారు. వెంకటసుబ్బమ్మకు రూ. 4,39,200/-, నూర్జహాన్ కు రూ.4,33,800/- మరియు గంగిరెడ్డికు రూ. 4,32,600 మొత్తం కలిపి రూ.17,37,700/- చెక్కులు అందజేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, ఏ.ఆర్ డీఎస్పీ జి.మునిరాజ, ఏ.ఓ శంకర్, ఆర్ ఐ లు కె.రాముడు, మధు, ఎస్బీ ఎస్ ఐ వెంకటక్రిష్ణ, బి.సూపరింటెండెంట్ ప్రసాద్, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యకుమార్, జిల్లా అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివాసుల నాయుడు,తేజ్ పాల్, లక్ష్మినారాయణ, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్ల పంపిణీలో ఏపీ దేశానికే ఆదర్శం

**- ఎమ్మెల్యే షాజహాన్‌బాషా**



**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం :** దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి జరుగుతోందని మదనపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు షాజహాన్ బాషా పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గంలో సెప్టెంబర్ నెలకు సంబంధించి ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్లు పంపిణి చేశారు. ఉదయం మదనపల్లి రూరల్ పింఛన్లు పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సాయంత్రం వరకు వివిధ ప్రదేశాల్లో జరిగిన పంపిణి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మదనపల్లి రూరల్ నందు ఎంపిడిఓ భాను ప్రసాదుతోపాటు స్థానిక టిడిపి నాయకులు,సచివాలయం సిబ్బంది,మదనపల్లి టౌన్ లో మునిసిపల్ కమీషనర్ ప్రమీల,తహసీల్దార్ ఖాజాబీ,పార్టీ నాయకులు,కార్యకర్తలు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వృద్ధులు,వికలాంగులు,వితంతువులకు సకాలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసి ఆయా కుటుంబాలకు భరోసాను కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ విధానం భారతదేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోందని కితాబునిచ్చారు. పెన్షన్లు పంపిణిపైన గ్రామాలు,పట్టణాల్లో లబ్ధిదారులు నుండి విశేష స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఒకటవ తారీఖునే అర్హులైన వారందరికీ పింఛన్లు పంపిణి చేయడం జరిగిందని స్పష్టం చేశారు. నిధులు కొరత వున్నా మరింత బాధ్యతాయుతంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని పనులు మంజూరైన ఖజానాలో నిధులు ఖాళీ అయ్యాయని వెల్లడించారు. ఏదేమైనా నియోజకవర్గం మరియు గ్రామాలు,పట్టణ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చలపతినాదెళ్ల విద్యాసాగర్, షంషీర్,నాగూర్ వలి,నాదెళ్ల శివ,34వ వార్డ్ ఇంచార్జ్ బొమ్మిశెట్టి పురుషోత్తం,కోళ్లబైలు ఇంఛార్జ్ ఆర్.శ్రీనివాసులు నాయుడు,35 వార్డు మాజీ కౌన్సిలర్ రామిశెట్టి ఆంజనేయులు,ఎర్రబెల్లి వెంకటరమణ రెడ్డి,తులసి రామకృష్ణ,మోడెం సిద్దప్ప,రామిశెట్టి నీలకంఠ,రామిశెట్టి కృష్ణ (కమాలమర్రి), తమ్మిశెట్టి రామకృష్ణ, బండి నాగరాజ,రెడ్డి రాయల్స్, వేల్పుల వెంకటేష్, సురేష్, ఆది, చలపతి, ఇంతియాజ్, దుర్గప్రసాద్, వేమయ్య, సుధాకర్ మండల అధికారులతోపాటు పెద్దఎత్తున నాయకులు,కార్యకర్తలు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన బస్సు సదుపాయం కల్పించిన గుత్తి ఇంచార్జ్



**గుత్తి-సూర్య వాస్తవం:** గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాలు మేరకు ఆయన సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో గుమ్మనూరు జయరాం తండ్రి పి బసప్ప చేతుల మీదుగా గుమ్మనూరు గ్రామం నందు గ్రామ పెద్దలు సమక్షంలో నూతన ఆర్టీసీ బస్సును ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ ఇంతకుముందు గుమ్మనూరు గ్రామానికి బస్సు సదుపాయం లేనందున గ్రామస్తులు ఇబ్బంది పడుతుండడంతో ఈ విషయాన్ని గుమ్మనూరు గ్రామ పెద్దలు ద్వారా గుమ్మనూరు నారాయణ గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మ నూరు జయరాం అధికారులు దృష్టికి తీసుకువెళ్లి అధికారులతో మాట్లాడి బస్సును గుంతకల్ టు చిప్పగిరి వయా బంటనహాళ్ వయా గుమ్మనూరు గ్రామానికి వచ్చే విధంగా చేశారు. అదేవిధంగా గుమ్మనూరు గ్రామ ప్రజలందరూ గుమ్మనూరు కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు, పాల్గొన్నారు.

## సెంట్రల్ ఎడిటర్స్ క్లబ్ నూతన కమిటీ



**తిరుపతి (సూర్య వాస్తవం):** చిన్న పత్రికల సంపాదకుల హక్కుల సాధన కోసం తిరుపతి నగరంలో బుధవారం సెంట్రల్ ఎడిటర్స్ క్లబ్ తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు. పట్టణంలోని రాస్ బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన సమావేశం అనంతరం తాత్కాలిక కమిటీని ఆయా జిల్లా వాసులతో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు త్వరలో పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర స్థాయి సమావేశం త్వరలో ఏర్పాటు చేసేందుకే ఈ తాత్కాలిక కమీటీని నియామకం చేస్తున్నట్లు వక్తలు తెలిపారు. తిరుపతి కేంద్రంగా ఈ ఎడిటర్స్ సెంట్రల్ క్లబ్ ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని పలువురు వక్తలు ఆనందం వ్యక్తం చేశారు. కమీటీ గౌరవాధ్యక్షులుగా సుధాకర్ ఆచారి, గిరిధర్, గౌరవ సలహాదారులుగా ముని క్రిష్ణయ్య, కోలా లక్ష్మీపతి, కన్వీనర్ గా రాజా నరేశ్ కుమార్ యాదవ్, కో- కన్వీనర్ గా సురేంద్రరెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రెటరీ గా ప్రసాద్, జోనల్ కమిటీ సభ్యులుగా కర్నూలు సునీల్ కుమార్, సద్దాం హుస్సేన్, అనంతపురం ఆరీఫ్ అలీ, కడప చెన్నకేశవ రెడ్డి, తిరుపతి బాలు, ప్రణీత్, గూడూరు రఫీ, దాసరి సుందరంలను ఎంపిక చేశారు.

## 97 శాతం పింఛన్లు పంపిణీ



**నార్పల-సూర్య వాస్తవం:** మండలంలో వర్షం వస్తున్న సచివాలయం అధికారులు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల 97 శాతం పంపిణీచేసినట్లు ఎంపిడిఓ దివాకర్ తెలిపారు.మండలంలో శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉదయం 5 గంటలకు సచివాలయ సిబ్బంది వర్షాన్ని కూడా లెక్కచేయకుండా పంపిణీ ప్రారంభించి సాయంత్రం 4 గంటల సమయానికి 97శాతం పంపిణీ పూర్తి చేశారు. మండలంలో 8731 పింఛన్ల లబ్ధి దారులకు గాను 8480 పింఛన్లు పంపిణీ పూర్తి చేశారన్నారు. వీరికి 3 కోట్ల 87 లక్షల 98 వేల రూపాయలను పంపిణీ చేశారన్నారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి బుక్కరాయసముద్రం పశుసంవ్ధక శాఖ ఎడి రత్న కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.దివాకర్, తహశీల్దార్ అరుణ కుమారిలు పర్యవేక్షించారని ఎంపీడీఓ తెలిపారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి



**లక్కిరెడ్డిపల్లి-సూర్య వాస్తవం:** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరిగా ఉంటుందని నెల్లూరు జిల్లా బ్రేక్ ఇన్స్పెక్టర్ బాలమురళీకృష్ణ,సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు. ఐసిడిఎస్ గ్రేడ్ వన్ సూపర్వైజర్ యాలమకూరి హైమావతి పదవి విరమణ స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బ్రేక్ ఇన్స్పెక్టర్ బాలమురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై తమను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి లో జన్మించి విద్యాభ్యాసం పూర్తి చేసి ఇక్కడే ఐసిడిఎస్ ఉద్యోగం పొంది తన తల్లి ఆయాగా, హైమావతి వర్కర్ గా పనిచేస్తూ కామన్ పరీక్షల్లో గ్రేడ్ వన్ సూపర్వైజర్ గా లక్కిరెడ్డిపల్లిలో కొనసాగి ఇక్కడే పదవి విరమణ పొందడం చాలా గొప్ప విషయం అన్నారు. చాగల గుట్టపల్లి లో తల్లి కూతుర్లు ఒకే సెంటర్లో పని చేశారని ఆయన అన్నారు. సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ హైమావతి ఐసిడిస్ ప్రాజెక్టులో 42 సంవత్సరాలు ప్రజలకు ఎన్నో సేవలు అందించిందని ఆమె కొనియాడారు. బిడ్డలను ఉన్నత చదువులు చదివించి గొప్ప ప్రయోజకులను చేసిందన్నారు. ఎంఈఓ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ హైమావతి చిన్నతనంలోనే చాలా కష్టాలు పడి పిల్లలను గొప్ప చదువులు చదివించారని ఆయన అన్నారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ విజయభాస్కర్, హెల్త్ సూపర్వైజర్ రాజేంద్రప్రసాద్, దేవదాసు, జెడ్పీ బాలికల హెచ్ఎం రవణమ్మ ,డాక్టర్ భరత్‌కుమార్, సూపర్వైజర్లు సుజాతమ్మ దాద బి అరుణకుమారి సోనీ పద్మ రాణి ఐసిడిఎస్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థికి తీవ్ర గాయాలు



**మదనపల్లె క్రైమ్--సూర్య వాస్తవం:** రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థి తీవ్రంగా గాయ పడినట్లు ముదివేడు పోలీసులు తెలిపారు. ఎస్సై దిలీప్ కుమార్ కథనం మేరకు.. పెద్దమండెం ప్రేమనగర్ కు చెందిన డిగ్రీ విద్యార్థి కే.మౌలాలి(20) బైకులో సొంత పనిపై శనివారం మదనపల్లెకు బయలుదేరాడు. స్కూటర్ మార్గమధ్యంలోని కురబలకోట రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్దకు రాగానే ఓ గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీకొని వెళ్లి పోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధిత విద్యార్థిని స్థానికులు వెంటనే 108లో స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించారు. ప్రథమ చికిత్సల అనంతరం కుటుంబ సభ్యులు అతన్ని మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయాకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు..

## చిత్తూరులో ఎన్‌టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**చిత్తూరు, సూర్యవాస్తవం:** చిత్తూరులో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో ముందస్తు ఎన్. టి. ఆర్. భరోసా పింఛన్ల పంపిణి పండుగ కార్యక్రమం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు అనగా శనివారం 31-08-2024 తేదిన చిత్తూరు నగరంలోని 47వ వార్డు స్థానిక లెనిన్ నగర్లోని గంగమ్మ గుడి మండపం వద్ద లబ్ధిదారులకి పండగ వాతావరణంలో ఒక్కరోజు ముందుగానే ఎన్. టి. ఆర్. భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఈ సంధర్భంగా గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు రేపు ఆదివారం సెలవు కావడంతో ఒక్క రోజు ముందుగానే సామాజిక పింఛన్ల పంపిణీ చేపట్టాలని బృహత్తర కార్యక్రమం చేపట్టి లబ్ధిదారులకు బాసటగా నిలిచారని పేర్కొన్నారు. 47వ వార్డులో డంప్ యార్డును యుద్ధ ప్రాతిపదికన శుద్ధి చేయించిన నగర పాలక కమిషనర్ జె. అరుణ స్ఫూర్తిగా ప్రతి ఉద్యోగి పని చేసి చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో చిత్తూరు నియోజకర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్తలు మారుతి, పల్లెంటి సునీల్ కుమార్, మాజీ మేయర్ కఠారి హేమలత, మేయర్ అముద, డెప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, నగర పాలక అధికారులు, ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### - మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి:** ఏపీలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లా డుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో ఆంధ్రప్రదేశ్‌లో నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్ష సూచనలు ఉన్న తరుణంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సూచనలు చేయాలన్నారు. అవసరమైన సహాయక చర్యలకు ప్రభుత్వ సిబ్బంది సిద్ధంగా ఉండాలని చెప్పారు. మ్యాన్ హెూల్, కరెంట్ తీగలు తెగిపడే ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. వాగులు, వంకల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు.

## శనీశ్వర ఆలయ దేవస్థానానికి పోటెత్తిన భక్తులు



**బంగారుపాళ్యం-సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం కె.జి.సత్రంకు దగ్గర తంబుగానిపల్లి రోడ్డు సి.ఆర్.కాలనీ వద్ద వెలసిన శ్రీవినాయక ఆంజనేయ సమేత శనీశ్వర స్వామి దేవస్థానానికి శనివారం శని త్రయోదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడం జరిగింది.స్వామివారికి తైలాభిషేకం, అభిషేకాలు, ప్రత్యేక పూజలు అర్చకులు వంశీ స్వామి నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ధర్మకర్త సి.దొరస్వామి దర్శన ఏర్పాట్లను చేశారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొని ఒకరు మృతి



**చిత్తూరు-సూర్యవాస్తవం:** చిత్తూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా, గాంధీ సర్కిల్ వద్ద ద్విచక్ర వాహనంలో వెళ్తున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో కిందపడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్పందించిన ట్రాఫిక్ పోలీసులు 108 ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ట్రాఫిక్ సీఐ నిత్యబాబు కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు.

## 4న ఉరుసు మహెూత్సవాన్ని విజయవంతం చేయండి

**రైల్వే కోడూరు-సూర్య వాస్తవం:** రైల్వేకోడూరు నియోజకవర్గంలోని కుక్కల దొడ్డి సమీపంలో ఉన్న పీర్ ఎకా మిర్ హజరత్ సర్వరుద్దిన్ ఉరుసు ఉత్సవాన్ని ఈ సెప్టెంబర్ 4 న నిర్వహిస్తున్నట్లు షేక్ అక్బర్ బాషా, కమిటీ మెంబర్స్ షేక్ జహంగీర్ భాష లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి వెంకటగిరి తిరుపతి, కడప, నందలూరు, చిట్వేలి తదితర ప్రాంతాల నుండి వందలాదిమంది పాల్గొంటారని వారు తెలిపారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లా సరిహద్దు ప్రాంతంలోని కుక్కల దొడ్డి నందు ఏర్పాట్లు పూర్తి చేశామని జహంగీర్ భాష తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ నాయకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొంటారని వారు వివరించారు.

## కారు ఢీకొని దంపతులకు తీవ్ర గాయాలు

**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం:** కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో దంపతులతో పాటు వారి ఏడదన్నర కుమార్తె సైతం తీవ్రంగా గాయపడింది. శనివారం సాయంత్రం చౌడేపల్లి మండలంలో జరిగిన ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని చౌడేపల్లి మండలం, బోయకొండ సమీపంలోని గట్టు వారి పల్లెకు చెందిన దంపతులు సొంత పనిమీద బైకులో బోయకొండకు వెళ్లారు. పని ముగించుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలోని బోయకొండ- గట్టువారిపల్లి గుట్టమోటు వద్ద కారు వేగంగా వచ్చి దంపతులు ప్రయాణిస్తున్న కారును ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో కాళ్లు చేతులు విరిగితే తీవ్రంగా గాయపడిన ముగ్గురిని స్థానికులు గుర్తించి 108లో చికిత్స కోసం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## రాష్ట్రంలో ముందుగానే అవ్వాతాతలకు పెన్షన్ పండుగ

- జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్



**గుత్తి ( సూర్య వాస్తవం ):** రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతినెలా 1వ తేదీన పింఛన్లు, జీతాలు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సంక్షేమంలో అన్ని ప్రభుత్వాలకంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రభుత్వం ముందుంటుందని జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం, గుత్తి పట్టణంలోని 14వ వార్డు నందు పెన్షన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 1వ తేదీ సెలవు కావడంతో ముందుగా 31వ తేదీనే పింఛన్లు ఇస్తున్నాం అని అనంతపురం జిల్లాలో 2,80,000 మందికి 125 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామంటే అది ఒక దారిస్నికుడు చంద్రబాబు వల్ల సాధ్యమని, ఇది నారా చంద్రబాబు నాయుడు దార్శినికతకు నిదర్శమని, రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు తీసుకెళ్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లుబీ వార్డ్ ఇన్చార్జులుబీ తెలుగుదేశం బిజెపి మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా కమిటీ ఛైర్మన్ ఏకగ్రీవ ఎన్నిక



**పామిడి రూరల్-సూర్య వాస్తవం:** విద్యా కమిటీ ఛైర్మన్లు ఏకగ్రీవ ఎన్నిక

పామిడి మండలం గజరంపల్లి గ్రామం నందు ప్రభుత్వ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ వైస్ ఛైర్మన్ ఎన్నికలు జరిగాయి. గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఆయన సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో ఎంఈఓ. మరియు గజరాంపల్లి గ్రామ పెద్దల సమక్షంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ , వైస్ ఛైర్మన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా ఎన్నుకున్న వారికినీ గుమ్మనూరు నారాయణ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు.

## తుడా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తా

తుడా వైస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఎన్. మౌర్య



**తిరుపతి -సూర్య వాస్తవం:** తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (తుడా) అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని వైస్ చైర్మన్ ఎన్.మౌర్య అన్నారు. శనివారం సాయంత్రం తుడా వైస్ చెర్మన్ గా ఎన్.మౌర్య పూర్తి స్థాయి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వి.సి. మాట్లాడుతూ తుడా వైస్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టడం తనకు ఎంతో సంతోషకరమని అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ గా జులై 24న బాధ్యతలు చేపట్టానని అన్నారు. 2019 వరకు నగరపాలక సంస్థ కమిషనర్ తుడా కు కూడా పూర్తి బాధ్యతలు నిర్వహించే వారని అన్నారు. అటు తరువాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుని తనకు తుడా వైస్ ఛైర్మన్ గా పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించారని అన్నారు. తుడా, నగరపాల్క సంస్థ సంయుక్తంగా అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందనారు. నగరపాలక సంస్థ, తుడాల అభివృద్ధికి శక్తీ వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తుడా వి.సి.గా బాధ్యతలు చేపట్టిన మౌర్య ను ఇంచార్జి వీసి గా పనిచేసిన వెంకట నారాయణ తో పాటు నగరపాలక సంస్థ, తుడా అధికారులు పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

# ఆ భూమి కొనలేదు ..!

## విద్యాసాగర్ ఇరికించారు' - ముంబయి సినీ నటి కేసులో కీలక మలుపు

**సూర్యవాస్తవం, విజయవాడ:** ముంబయికి చెందిన సినీ నటి వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. అసలు తమకు ఆమె భూమి అమ్మలేదని ఈ కేసులో కీలక సాక్షిగా ఉన్న నాగేశ్వరరాజు తేల్చిచెప్పారు. వైఎస్సార్సీపీ నేత విద్యాసాగర్ ఆ కేసులో మమ్మల్ని ఇరికించారని, తమ పరువుకు భంగం కలిగించి నందుకు ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ ఆయన తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో అక్రమ కేసు వ్యవహారం మరో కీలక మలుపు తిరిగింది. ఆమెపై వైఎస్సార్సీపీ నాయకుడు కుక్కల విద్యాసాగర్ చేసిన ఫిర్యాదులో కీలక సాక్షిగా పేర్కొన్న కృష్ణా జిల్లా మొవ్వ మండలం కోసూరుకు చెందిన మాజీ సర్పంచ్ నాగేశ్వరరాజు అసలు ఆ వ్యవహారంతో తనకు సంబంధమే లేదని తేల్చేశారు. తనతో పాటు, తన అల్లుడు బోరుకాటి భరత్కుమార్ ఆధార్ కార్డులను విద్యాసాగర్ దుర్వి నియోగం చేసి, ఆ కేసులో అన్యాయంగా ఇరికించారంటూ పోలీసుస్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశారు. విజయవాడ పోలీసు కమిషనర్కూ ఆ మేరకు లేఖ రాశారు. జగ్గయ్యపేటలో తన ఐదెకరాల భూమిని కాదంబరీ జత్వానీకి విక్రయించినట్లు ఆమె ఫోర్జరీ పత్రాలు సృష్టించారన్నది కుక్కల విద్యాసాగర్ చేసిన ప్రధాన అభియోగం. ఆ భూమిని నాగేశ్వరరాజు, ఆయన అల్లుడు భరత్కుమార్లకు ముంబయి నటి అమ్మజూపారని, వారి నుంచి అడ్వాన్సుగా 5 లక్షల రూపాయలు సైతం వసూలుచేశారని ఈ ఏడాది ఫిబ్రవరి 2న ఇబ్రహీంపట్నం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో విద్యాసాగర్ పేర్కొన్నారు. వారిద్దరినీ సాక్షులుగా చేర్చారు. అప్పట్లో ఈ కేసులో నాగేశ్వరరాజు, భరత్కు మార్ల వాంగ్మూలాలను ఇబ్రహీంపట్నం పోలీసులు రికార్డు చేశారు. అయితే తమకు ఎవరూ ఆ భూమిని అమ్మజూపలేదని, తామెవరికీ అడ్వాన్స్ కూడా ఇవ్వలేదని తాజాగా చేసిన ఫిర్యాదులో స్పష్టంచేశారు. ఇందంతా చూస్తుంటే ముంబయి నటిపై పోలీసులు ఎంత అన్యాయంగా కేసు పెట్టారో అర్థమవుతోంది.

**దర్శనం కోసం ఆధార్ కార్డులిస్తే:-** కృష్ణా జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్, విద్యాసాగర్ తండ్రి కుక్కల నాగేశ్వరరావు తమకు సన్నిహితులని, ఆయనపై తమకెంతో గౌరవముందని, కానీ ఆయన కుమారుడు విద్యాసాగర్తో తమ కెలాంటి సంబంధాలు లేవని నాగేశ్వరరాజు కూచిపూడి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో స్పష్టంచేశారు. తిరుమల శ్రీవారి దర్శనానికి సిఫారసు లేఖల కోసం తమ ఆధార్ కార్డుల నకళ్లను కుక్కల నాగేశ్వరరావు దగ్గర వ్యక్తిగత సహా యకుడిగా పనిచేసిన గొరిపర్తి శ్రీనివాసరావుకు అందజేశామని, వాటిని దుర్వినియోగం చేసి ఆ కేసులో తమను ఇరికించారని నాగేశ్వరరాజు పేర్కొన్నారు. "నేను, నా అల్లుడు భరత్కుమార్ ముంబయి నటి నుంచి ఐదు ఎకరాలు కొన్నట్టు, 5 లక్షల రూపాయలు అడ్వాన్స్గా చెల్లించి నట్టు మా ఆధార్కార్డులను ఉపయోగించి నకిలీ పత్రాలు సృష్టించారు. ఆ విషయం మాకు పోలీసులు, మీడియా ద్వారా తెలిసిందని, మేము ఆ భూమిని కొనలేదని, అడ్వాన్స్ కూడా ఏమీ ఇవ్వలేదు. విద్యాసాగర్, శ్రీనివాసరావు కలసి మమ్మల్ని ఆ కేసులో ఇరికించారని తేలిపారు. వారు చేసిన పనికి మా పరువు ప్రతిష్ఠలకు భంగం వాటిల్లింది. వారిద్దరిపైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా .. సినీ నటి కేసుతో మాకు సంబంధం లేదు. మాకు న్యాయం చేయండి" అని నాగేశ్వరరాజు విజయవాడ సీపీకి చేసిన ఫిర్యాదులోనూ ప్రస్తావించారు. చిందా నాగేశ్వరరాజు ఫిర్యాదుచేశారని, కానీ అది కూచిపూడి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన వ్యవహారం కాకపోవడంతో కేసు నమోదుచేయలేదని కూచిపూడి ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. నాగేశ్వరరాజు కంప్లైంట్?పై విజయవాడ పోలీసుల్ని, న్యాయనిపుణుల్ని సంప్రదించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్టు కృష్ణా జిల్లా పోలీసులు తెలిపారు.

# 13 ఏళ్ల తర్వాత కేసు కొట్టివేత

**హిందూపురం-సూర్య వాస్తవం:** దాదాపు దశాబ్ద కాలం తర్వాత చిలమత్తూరు మండలం కొడికొండ చెక్ పోస్టు వద్ద జరిగిన సంఘటనకు సంబంధించి నమోదైన కేసు శనివారం స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో కొట్టివేశారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గత 2012 సంవత్సరంలో చిలమత్తూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సాయి యేసు పాఠశాలకు విద్యార్థులను తీసుకుని వస్తున్న బస్సు రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ నేపథ్యంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందడంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్థానిక నాయకులు, పలువురు యువకులు పెద్ద ఎత్తున కొడికొండ చెక్ పోస్టు వద్ద ఆందోళన కార్యక్రమాలకు దిగారు. కొడికొండ చెక్ పోస్టు వద్ద ఫ్లై ఓవర్ నిర్మించాలని, మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. దీనిపై అప్పట్లో 60 మందిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేశారు. ఇందులో కేసు విచారణ సమయంలోనే ఆరుగురు నిందితులు మృతి చెందగా మిగిలిన 54 మందిపై నేరం రుజువు కాకపోవడంతో కేసును



కొట్టివేస్తూ సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్ తీర్పు చెప్పారు. నిందితుల తరఫున సీనియర్ న్యాయవాది రామచంద్రారెడ్డి, కృష్ణమూర్తి వాదించగా ప్రాసిక్యూషన్ తరపున ఏపీపి ఇందాద్ వాదించారు. ఈ కేసులో దాదాపు 25 మంది సాక్షులను విచారించారు. 13 ఏళ్ల అనంతరం కేసు కొట్టి వేయడంతో సంబంధిత కేసుల్లో నిందితులుగా ఉన్న కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

## రాజకీయాలకు అతీతంగా

# వినాయక చవితి మహోత్సవాలు

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు





**తిరుపతి -సూర్య వాస్తవం:** తుడ మైదానంలోని ఇండోర్ స్టేడియంలో తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. శనివారం ఉదయం ఆఫీస్ ప్రారంభించిన అనంతరం కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహిచించారు. ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవం నిర్వహణకు అందురూ సహకరించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. విగ్రహాల ఏర్పాటులో మండప నిర్వహకులు నిబంధనలు పాటించాలని ఆయన చెప్పారు. విగ్రహాల ఏర్పాటులో ప్రజలు కమిటీ సహకారం తీసుకోవాలని ఆయన సూచించారు. విగ్రహాల ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులను ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం సింగల్ విండో విధానంలో ఇచ్చేందుకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. వినాయక నిమజ్జనం ఎటువంటి ఆటంకాలు లేకుండా జరిపేందుకు అధికార యంత్రాంగం పూర్తిగా సహకరిస్తుందని ఆయన తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అందురూ వినాయక చవితి ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, ఉత్సవ కమిటీ సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, కొత్తపల్లి అజయ్ కుమార్, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ఊక విజయ్ కుమార్, ఆర్సీ మునికృష్ణా, రాజా రెడ్డి, టిడి వరప్రసాద్, గుండాల గోపీనాథ్, రుద్రకోటి సదాశివ, తులసి యాదవ్ పాల్గొన్నారు.

# చదువుతో పాటు ప్రవర్తన, గుణగణాలు ముఖ్యం

## జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం క్రైం(సూర్య వాస్తవం):** ప్రతీ విద్యార్థికి చదువుతో పాటు ప్రవర్తన, గుణగణాలు ముఖ్యమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. జిల్లాకు చెందిన పోలీసు పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర డి.జి.పి ద్వారకా తిరుమల రావు ఉత్తర్వులు మేరకు 2023-24 సం., ప్రతిభా పురస్కరాలు (మెరిట్ స్కాలర్ షిప్పులను) జిల్లా ఎస్పీ అందజేశారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి జిల్లాకు చెందిన 74 మంది పోలీసు పిల్లలకు రూ. 4,40,500/- విలువ చేసే మెరిట్ స్కాలర్ షిప్పులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ ప్రసంగించారు. తల్లిదండ్రుల పెంపకం, సహవాసంతో క్యారెక్టర్ నిర్ణయిస్తాయి. ఆత్మ విశ్వాసంతో ముందుకెళితే ఏదీ అసాధ్యం కాదు. ప్రస్తుత పరిస్థితుల్లో మంచి చెడులు మనపక్కనే ఉంటాయి. ఎంచుకోవడంలోని మన భవిష్యత్తు ఆధారపడి ఉంటాయి. అభివృద్ధి, భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుంది. తల్లిదండ్రులైన పోలీసులు నిత్యం బ్యుజీగా ఉంటూ మీ కోసం తక్కువ టైం కేటాయించినా మీరు మంచిగా మార్కులు సాధించడం ముదావహం. ఈకాలంలో మంచి పిల్లలు ఉండటం తల్లిదండ్రులకు అదృష్టం. నా వంతుగా మీ చదువులకు సపోర్టు చేస్తానని ఎస్పీ పేర్కొన్నారు. పదవ తరగతి, ఇంటర్ , డిగ్రీ, చదువుల్లో రాణించిన పోలీసు పిల్లలు ఒక్కొక్కరికి రూ. 4 వేల నుండీ రూ. 10 వేల వరకు అందజేశారు. అనంతరం... 134 మంది పోలీసు పిల్లలకు ప్రతిభా పురస్కారాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, ఏ.ఆర్ డీఎస్పీ జి.మునిరాజ, ఏ.ఓ శంకర్, ఆర్ ఐ లు కె.రాముడు, మధు, ఎస్బీ ఎస్ ఐ వెంకటక్రిష్ణ, బి.సూపరింటెండెంట్ ప్రసాద్, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యకుమార్, జిల్లా అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివాసుల నాయుడు,తేజ్ పాల్, లక్ష్మినారాయణ, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయ ఈవోగా

# గురు ప్రసాద్ నియామకం



**ఐరాల-సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం శ్రీ కాణిపాక వినాయక స్వామి ఆలయానికి దేవాదాయ శాఖ కర్నూలు డిప్యూటీ కమిషనర్ గా ఉన్న గురు ప్రసాద్ ను కాణిపాకం ఆలయ ఈవో గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. శనివారం సాయంత్రం ఆరు గంటలకు కాణిపాకం ఈవోగా గురు ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఆలయ అర్చకులు ఆయనకు దైవ దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో గురు ప్రసాద్ మాట్లాడుతూ, రాబోయే బ్రహ్మోత్సవాలు పకడ్బందీగా నిర్వహించి భక్తులకు అన్ని సౌకర్యాలతో దర్శన భాగ్యం కల్పించనున్నట్లు దీనికి ఆలయ సిబ్బంది సక్రమంగా పనిచేయాలని ఆయన సూచించారు. దర్శన సమయాల్లో ఆలయంలోపల సీసీ కెమెరాలు పనిచేయాలని ఆయన ఆలయ సిబ్బందికి సూచించారు.

## జిల్లాలో 94.5 శాతం

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ పూర్తి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల - సూర్య వాస్తవం ప్రతినిధి ఆగస్ట్ 31:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని సాయంత్రం 6 గంటల సమయానికి 94.5 శాతం పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నంద్యాల పట్టణంలోని 26, 27 వార్డులలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నంద్యాల, బండి ఆత్మకూరు మండలాల్లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వృద్ధ మహిళలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే అన్ని మండలాలలో వర్షాలు కురుస్తున్నప్పటికీ లెక్కచేయకుండా సాయంత్రం 6 గంటల సమయానికి 2,07,003 మందికి పెన్షన్లను పంపిణీ చేసి 94.5 శాతం పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఇ - పంట నమోదు ప్రక్రియను

# త్వరితగతిన పూర్తి చేయండి

### వ్యవసాయ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి, ఆగస్టు 31:** ఖరీఫ్ సీజన్ 2024 కు సంబంధించి ఈ- పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజుకుమారి వ్యవసాయ అధికారులను ఆదేశించారు శనివారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో ఇ - పంట నమోదుపై జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తో కలిసి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 2024 ఖరీఫ్ సీజన్ లో సాగైన పంట వివరాలను ఇ - పంట నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేసి ఈ నెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రాష్ట్రస్థాయిలో నంద్యాల జిల్లా 20 వ స్థానంలో ఉందని నిర్ణీత కాల వ్యవధి కంటే ముందుగానే పూర్తిచేసి ఎగువ స్థానంలో ఉంచేందుకు కృషి చేయాలన్నారు. అలాగే విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విఆర్ఓ అధికార ధ్రువీకరణ, రైతు ఈ కేవైసీ ఏకకాలంలో పూర్తి చేస్తూ ఇ-పంట నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేసి జిల్లాను టాప్ 5 లో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అతి తక్కువ ప్రగతి చూపిన మండల వ్యవసాయ అధికారులను మందలిస్తూ పనితీరు మెరుగుపరచుకొని రాష్ట్రంలో జిల్లాను ఎగువ స్థానంలో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళి కృష్ణ, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు డ్రోన్లతో మందులు పిచికారీ

## కమిషనర్ ఎన్.మౌర్య





**తిరుపతి-సూర్య వాస్తవం:** నగరంలో దోమల వృద్ధిని నియంత్రించడానికి, నీటి కుంటల్లో దోమ లార్వాలను నాశనం చేయడానికి డ్రోన్లతో మందును పిచికారి చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని వినాయక సాగర్ వద్ద శనివారం డ్రోన్లతో మందును పిచికారి కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మౌర్య మాట్లాడుతూ నగరంలో నీటి కుంటలు, నీటి నిల్వ ప్రాంతాల్లో ఎక్కువగా దోమలు వృద్ధి చెందుతున్నాయని అన్నారు. వాటిని నివారించేందుకు మనుషులు వెళ్లలేని నీటి కుంటలు, నిల్వ నీటి ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో మందును పిచికారీ చేస్తున్నామన్నారు. నిల్వ నీటిలోని దోమ లార్వాలను నాశనం చేయడం ద్వారా దోమల పెరుగుదలను నియంత్రించ వచ్చునని అన్నారు. అధికారులు గుర్తించిన దోమల వృద్ధి ఎక్కువగా ఉన్న 32ప్రాంతాలతో పాటు మొత్తం 209 ఎకరాల్లో పైరోసిస్ ఆయిల్ ఎమల్సన్ మందును 1:4 నిష్పత్తిలో పిచికారీ చేస్తున్నామని అన్నారు.

ప్రతి రోజూ 20 ఎకరాల్లో ఈ మందులు చల్లే కార్యక్రమం చేస్తామని అన్నారు. అలాగే వినాయక చవితి నిమజ్జనానికి జరుతున్న ఏర్పాట్లను ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. అన్ని పనులు గడువు లోపు పూర్తి చేయాలని, భక్తులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా ఏర్పాట్లు ఉండాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, సెక్రటరీ అజయ్ తదితరులు ఉన్నారు.

# రోడ్లపై బైక్ రేస్ నిర్వహిస్తే కేసులు



**హిందూపురం-సూర్య వాస్తవం:** హిందూపురం పట్టణంలో రోడ్లపై బైక్ రేస్ లను నిర్వహిస్తూ ప్రజలు, ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్పీమహేష్ హెచ్చరించారు. శనివారం హిందూపురంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో రోడ్లపై బైక్ రేసులు నిర్వహించే యువకులకు డిఎస్పీ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ,అతివేగంగా బైక్ రేస్ లో నిర్వహించడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. నిబంధనలను పాటించాలని, ఇకపై బైక్ రేస్ లకు పాల్పడితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని డీఎస్పీ మహేష్ హెచ్చరించారు. కార్యక్రమంలో టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం, సిబ్బంది పాల్గొన్నారు.



# తండ్రీ కొడుకులుగా..?

ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరి కృష్ణ.కె నిర్మిస్తున్నారు. ఎన్టీఆర్‌కి జోడీగా బాలీవుడ్ నాయిక జాన్వీకపూర్ నటిస్తుండగా, మరో బాలీవుడ్ నటుడు సైఫ్ ఆలీఖాన్ కీలక పాత్ర పోషిస్తు న్నారు. హై యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా 'దేవర'ను రెండు భాగాలుగా రూపొందిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో 'దేవర: పార్ట్ 1'ను తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో సెప్టెంబర్ 27న రిలీజ్ చేయనున్నారు.

ఈ నేపథ్యంలో రిలీజ్ డేట్ ఇక కేవలం 30 రోజులు మాత్రమే ఉందని గుర్తు చేస్తూ మేకర్స్ రిలీజ్ చేసిన ఫియర్ ఆఫ్ ఫేసెస్ పోస్టర్‌లో రెండు భిన్నలుక్స్‌తో ఎన్టీఆర్ సర్‌ప్రైజ్ చేశారు. అంతే కాదు ఈ సినిమాలో తండ్రీ కొడుకులుగా ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేస్తున్నారా? అనే సందేహానికి కూడా తెర తీశారు. ఆ సందేహం కరెక్టో కాదో తెలియాలంటే సినిమా రిలీజ్ వరకు ఆగాల్సిందే.

## మా అమ్మ చిరకాల స్వప్నం ఇదే..!

తన సొంతూరు కర్ణాటకలోని కుందపురకు నన్ను తీసుకువచ్చి, ఉడుపి శ్రీకృష్ణుడి దర్శనం చేయించాలనేది తన తల్లి చిరకాల స్వప్నం అని, అది ఇవాళ నెరవేరిందని టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ తెలిపారు. సెప్టెంబర్ 2 తన తల్లి పుట్టినరోజని... జన్మదినానికి ముందు ఆమె కోరిక నెరవేరడం తనకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఇంతకంటే గొప్ప బహుమతిని ఆమెకు తాను ఇవ్వలేనని చెప్పారు. ఈ కల నెరవేరేందుకు తనతో పాటు ఉన్న దర్శకుడు ప్రశాంత్ నీల్, సినీ నిర్మాత, హెుంబలే గ్రూప్ వ్యవస్థాపకుడు విజయ్ కిరగండూర్ కి ధన్యవాదాలు తెలుపుతున్నానని తారక్ చెప్పారు. తన ఆప్త మిత్రుడు రిషబ్ శెట్టి (కాంతార ఫేమ్) తమతో ఉండటం ఈ సంతోష సమయాన్ని మరింత ప్రత్యేకంగా మార్చిందని అన్నారు. తన తల్లి, రిషబ్ శెట్టి, ప్రశాంత్ నీల్ లతో కలిసి దిగిన ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు.



# కుబేరలో కీలక పాత్ర

ధనుష్, నాగార్జున, డైరెక్టర్ శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'కుబేర'. నాగార్జున పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు హై బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం తమిళం, తెలుగు, హిందీ భాషల్లో తెరకెక్కుతోంది.

**కూలీలో సైమన్‌గా నాగ్**

రజనీకాంత్ తాజాగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' సినిమా చేస్తున్నారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రంలో సైమన్ అనే పవర్‌ఫుల్ పాత్రలో నాగార్జున నటిస్తున్నారు. నాగార్జున్ బర్త్‌డే సందర్భంగా రిలీజ్ చేసిన సైమన్‌గా నాగార్జున లుక్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది.



# పారాలో పతక మోత

- అవని లేఖర పసిడి గురి - మనీశ్ నర్వాల్‌కు సిల్వర్
- మోన, ప్రీతి పాల్‌లకు కాంస్యాలు - పారిస్ 2024 పారాలింపిక్స్

**పారిస్:** పారాలింపిక్స్‌ను టీమ్ ఇండియా ఘనంగా మొదలెట్టింది. స్టార్ షఉటర్ అవని లేఖర పారాలింపిక్స్ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించింది. పారాలింపిక్స్‌లో పసిడి నెగ్గిన తొలి భారత పారా షఉటర్‌గా నిలిచిన అవని.. పారిస్‌లో మళ్లీ పసిడి నెగ్గి బంగారు పతకం నిలుపుకున్న తొలి పారా అథ్లెట్‌గానూ నిలిచింది. షఉటింగ్‌లో అవని లేఖర పసిడి పతకంతో పారిస్ పారాలింపిక్స్‌లో భారత్ పతక ఖాతా తెరిచింది. పారాలింపిక్స్ పోటీల రెండో రోజు భారత్ ఏకంగా నాలుగు పతకాలు కైవసం చేసుకుంది.

పారిస్ : పారా అథ్లెట్లు ప్రపంచ క్రీడా వేదికపై భారత్‌కు గోల్డెన్ స్టాండర్డ్స్ నెలకొల్పారు. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగం (ఎస్‌హెచ్1) విభాగంలో భారత్ ఏకంగా రెండు పతకాలు సాధించింది. గతంలో భారత్ ఎన్నడూ మెడల్ పోడియంపై ఇలా రెండు పతకాలు ఒకే విభాగంలో సాధించలేదు. పారిస్ పారాలింపిక్స్‌లో అవని లేఖర, మోన అగర్వాల్ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించారు. టోక్యో పారాలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ అవని లేఖర పారిస్‌లో పసిడి నిలబెట్టుకోగా.. తొలి ప్రయత్నంలోనే మోన అగర్వాల్ ప్రతిష్టాత్మక పారా విశ్వ క్రీడల్లో పతకం సాధించింది. పారాలింపిక్స్ 2024 రెండో రోజు పోటీల్లో భారత్ మరో రెండు పతకాలు సహా నాలుగు మెడల్స్ ఖాతాలో వేసుకుంది.

**డబుల్ ధమాకా**

మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ (ఎస్‌హెచ్1) విభాగంలో భారత్ డబుల్ ధమాకా చూపించింది. డిఫెండింగ్ చాంపియన్ , 22 ఏండ్ల అవని లేఖర పసిడి పతకం నిలుపుకోగా.. కొత్త కెరటం మోన అగర్వాల్ సైతం పతక వేటలో మెప్పించింది. ఫైనల్లో అనుభవాన్ని అంతా ఉపయోగించిన అవని లేఖర సూపర్ గురితో 249.7 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. పసిడి పతకం సొంతం చేసుకుంది. 36 ఏండ్ల మోన అగర్వాల్ తొలి ప్రయత్నంలోనే పతకం సాధించింది. ఆరంభంలో నెమ్మదించినా ఆఖరు రౌండ్ల సిరీస్‌లలో మోన మెప్పించింది. 228.7 పాయింట్లతో కాంస్య పతకం అందుకుంది. దక్షిణ కొరియా షఉటర్ లీ 246.8 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ అందుకుంది. ఫైనల్ సిరీస్‌లో అవని లేఖర 9.9తో ఒత్తిడిలో పడగా.. అదే సిరీస్‌లో దక్షిణ కొరియా షఉటర్ 6.8 పాయింట్లే సాధించింది. దీంతో అవని లేఖర సులువుగా బంగారు పతకం ఎగరేసుకుపోయింది. అవని లేఖర, మోన అగర్వాల్ పారిస్ పారాలింపిక్స్‌లో మరో మెడల్‌పై సైతం కన్నేశారు. మహిళల 50 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో ఈ పతక జోడీ బరిలోకి దిగనుంది.



**మనీశ్ నర్వాల్‌కు సిల్వర్**

షఉటింగ్‌లో టీమ్ ఇండియాకు మరో మెడల్ లభించింది. టోక్యో పారాలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ మనీశ్ నర్వాల్ పారిస్‌లోనూ పతకం సాధించాడు. పురుషుల 20 మీటర్ల ఎయిర్ పిస్టల్ (ఎస్‌హెచ్1) విభాగంలో మనీశ్ నర్వాల్ సిల్వర్ మెడల్ సాధించాడు. 22 ఏండ్ల మనీశ్ నర్వాల్ ఆరంభంలో ఆశించిన స్కోరు చేయలేదు. ఆ తర్వాత నెమ్మదిగా బిగ్ స్కోర్లు సాధించిన మనీశ్ 234.9 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. పారాలింపిక్స్‌లో వరుసగా పతకాలు సాధించాడు. దక్షిణ కొరియా షఉటర్ 237.4 పాయింట్లతో పసిడి నెగ్గగా.. చైనా షఉటర్ కాంస్య పతకం సాధించాడు.

**ప్రీతి పాల్ రికార్డు పరుగు :** ప్రీతి పాల్ ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో చరిత్ర సృష్టించింది. పారాలింపిక్స్ అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు పందెంలో భారత్‌కు తొలి పతకం సాధించిన పారా స్ప్రింటర్‌గా ప్రీతి పాల్ రికార్డు నెలకొల్పింది. మహిళల 100 మీటర్ల పరుగు (టీ 35) విభాగంలో ప్రీతి పాల్ 14.21 సెకండ్ల టైమింగ్‌తో కాంస్య పతకం సాధించింది.

## ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లు..



హైదరాబాద్ -సూర్య వాస్తవం

6 బంతుల్లో 6 సిక్సర్లు కొట్టడం అంటే అంత సామాన్యమైన విషయం కాదు. దిగ్గజ క్రికెటర్లు.. స్టార్ క్రికెటర్లకు సైతం ఈ రికార్డ్ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. కానీ ఇంకా క్రికెట్ ఓనమాలు నేర్చుకుంటున్న ప్రియాంష్ ఆర్య అలవోకగా 6 బంతుల్లో 6 సిక్సర్లు బాదేశాడు. ఢిల్లీ ప్రీమియర్ లీగ్ లో భాగంగా ఈ యువ క్రికెటర్ ఈ ఘనతను సాధించాడు. దీంతో భారత క్రికెట్ లో యువరాజ్ సింగ్ తర్వాత ఆరు బంతులకు ఆరు సిక్సర్ల కొట్టిన ప్లేయర్ గా చరిత్ర సృష్టించాడు.

ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా శుక్రవారం (ఆగస్టు 30) రాత్రి సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్జ్, నార్త్ ఢిల్లీ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ లీగ్ లో సూపర్‌స్టార్జ్ తరపున ఆడుతున్న ప్రియాంష్.. స్పిన్నర్ మనన్ భరద్వాజ్ బౌలింగ్ లో ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్ లో మొత్తం 39 బంతుల్లోనే సెంచరీ చేసుకున్న ప్రియాంష్.. 50 బంతుల్లో 120 పరుగులు చేసి ఔటయ్యాడు. అతనితో పాటు ఆయుష్ బదోని (165) ఆకాశమే హద్దుగా చెలరేగడంతో ఢిల్లీ సూపర్‌స్టార్జ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి ఏకంగా 308 పరుగులు చేసింది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )